



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 140 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : నరసరావుపేట | ఆదివారం 25 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :140 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : NARASARAO PETA | SUN 25 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## అమెరికాలో మంచు తుపాను విలయతాండవం...

### 16 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ, 8,000 విమానాలు రద్దు!

- అమెరికాను ముంచెత్తుతున్న భారీ మంచు తుపాను
- దాదాపు 20 కోట్ల మంది ప్రజలపై తీవ్ర ప్రభావం
- 16కు పైగా రాష్ట్రాల్లో స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ విధింపు
- వారాంతంలో 8,000కు పైగా విమాన సర్వీసులు రద్దు
- పలు ప్రాంతాల్లో విపత్తు స్థాయి మంచు పేరుకుపోయే ప్రమాదం

పెన్ పవర్ డెస్క్:అమెరికా చరిత్రలోనే అత్యంత తీవ్రమైన మంచు తుపానుల్లో ఒకటి దేశాన్ని అతలాకుతలం చేస్తోంది. టెక్సాస్ నుంచి న్యూ ఇంగ్లాండ్ వరకు సుమారు 2,000 మైళ్ల విస్తీర్ణంలో ఈ తుపాను ప్రభావం చూపుతుండటంతో అగ్రరాజ్యం గజగజ వణికిపోతోంది.

- మిగతా 2లో...



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ...

### ఇద్దరు మావోలు అరెస్ట్

- దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ సాల్మన్, ఆయన భార్య అరెస్ట్
- అచ్చంపేటకు వచ్చిన మావోయిస్టు దంపతులు
- అరెస్ట్ చేసిన నాగర్ కర్నూలు పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఇప్పటికే వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లతో భారీగా దెబ్బతిన్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్, మిలిటరీ

- మిగతా 2లో...

## నా మిత్రుడు అనునిత్యం నగరి కోసం తపించేవారు

- కుప్పం తరహాలో నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని సీఎం హామీ
- 2029 నాటికి నగరికి కృష్ణా జలాలు తీసుకువస్తానని వెల్లడి
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరిలో సీఎం చంద్రబాబు పర్యటన
- రాష్ట్రవ్యాప్త సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- వలసలు నివారించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గాన్ని తన సొంత నియోజకవర్గమైన కుప్పం తరహాలో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. 2029 ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలను తీసుకొచ్చి సాగు, తాగునీటి కష్టాలు తీర్చే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక యువత ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా పరిశ్రమలను తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. శనివారం నగరిలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అభివృద్ధిపై కీలక హామీలు ఇచ్చారు.నగరితో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, "నగరి తెలుగుదేశం పార్టీకి కంచుకోట. నా మిత్రుడు, దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం తపించేవారు. గడిచిన ఐదేళ్లలో ఇక్కడ అభివృద్ధి ఆగిపోయింది. ఇప్పుడు మళ్లీ మంచి రోజులు మొదలయ్యాయి" అని వ్యాఖ్యానించారు. పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన పీ4 (పేదరికంపై గెలుపు) కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను కూడా సీఎం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ నాయుడు, ఎంపీ డి.ప్రసాదరావు తదితర నేతలు, అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వ్యర్థాల సేకరణ కోసం రూపొందించిన 'స్వచ్ఛ రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన మెప్మా, డ్వాక్రా మహిళల ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి వారిని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ పలువురిని సన్మానించారు.

"స్వచ్ఛాంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది మనందరి జీవన విధానం కావాలి. ఏడాది క్రితం ఒక ఉద్యమంలా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రతి నెలా మూడో శనివారం నేతలు, అధికారులు పాల్గొంటున్నారు. ప్రజలంతా భాగస్వాములైతేనే దీని లక్ష్యం నెరవేరుతుంది" అని పిలుపునిచ్చారు. సమైక్యాంధ్రలో సీఎంగా ఉన్నప్పుడు తాను ప్రారంభించిన జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు.



## విదేశాల్లో భారత్ 'వాంటెడ్'.. రెండేళ్లలో 70 మంది గుర్తింపు

- 'వాంటెడ్' జాబితాలో ఉన్న వారిలో 70 మంది విదేశాల్లో ఉన్నారు: కేంద్ర ప్రభుత్వం
- పరారీలో ఉన్న వారి గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందన్న కేంద్రం
- ఇతర దేశాలు వెతుకుతున్న 203 మంది నిందితులు భారత్‌లో ఉన్నట్లు వెల్లడి
- వాంటెడ్ జాబితాలో ఉన్న వారిలో 27 మంది గత ఏడాది తిరిగి వచ్చినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:గత రెండేళ్లలో 'వాంటెడ్' జాబితాలో ఉన్న వారిలో 70 మంది విదేశాల్లో ఉన్నట్లు గుర్తించామని కేంద్ర ప్రభుత్వం ఒక నివేదికలో తెలిపింది. వివిధ కేసుల్లో నిందితులుగా ఉండి, పరారీలో ఉన్న వారిని గుర్తించే ప్రక్రియ

- మిగతా 2లో...

## సినీ గ్లామర్ తో రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదు

### కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ



- ఎన్టీఆర్ తర్వాత సినీ ఇమేజ్ మీదే నిలదొక్కుకున్న ఉదాహరణలు లేవన్న వర్మ
- సమస్యలపై పోరాటమే రాజకీయాల్లో అసలైన బలం అని వ్యాఖ్య
- పవన్ బలమైన ప్రజా నాయకుడిగా ఎదిగారని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:సినిమా గ్లామర్ ఒక్కటే ఆధారంగా పెట్టుకుని రాజకీయాల్లో దీర్ఘకాల విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఎన్టీఆర్ తర్వాత కేవలం సినీ ఇమేజ్ మీదే రాజకీయాల్లో నిలదొక్కుకున్న ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమయ్యే నాయ కత్వం, వారి సమస్యలపై పోరాటమే రాజకీయాల్లో అసలైన బలం అని ఆయన అభిప్రాయపడ్డారు.అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను మాత్రం భిన్నంగా చూడాలన్నారు. పవన్ కల్యాణ్ కేవలం సినీ నటుడిగానే కాకుండా, ప్రజల మధ్య ఉండే బలమైన ప్రజా నాయకుడిగా ఎదిగారని శ్రీనివాస్ వర్మ ప్రశంసించారు. ప్రజా సమస్యలపై నేరుగా పోరాడటం, ప్రజలతో సన్నిహితంగా మెలగడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. అలాగే, కూటమిగా కలిసి

- మిగతా 2లో...

## బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉంది



- బాలికల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్న కందుల దుర్గేశ్
- వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాలని వ్యాఖ్య
- వారి భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:సమాజంలో బాలికల భద్రత, వారి చదువు, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నిడదవోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ బాలికా దినోత్సవం' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

- మిగతా 2లో...

## బాలికలే భవిష్యత్ దీపికలు



పెన్ పవర్ డెస్క్:జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలే భవిష్యత్ దీపికలని పేర్కొన్నారు. 'సరైన నైపుణ్యాలు, అవకాశాలు కల్పిస్తే బాలికలు ఆకాశమే హద్దుగా రాణిస్తారు. వారి హక్కులు, విద్య, భద్రత కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. బాలికలపై వివక్షను విడనాడదాం.. వారికి సమాన హక్కులు కల్పిద్దాం" అని లోకేశ్ అన్నారు.

## భారత్ పై తగ్గనున్న ట్రంప్ టారిఫ్ లు..!



- భారత్ పై 50 శాతం సుంకాలు వసూలు చేస్తున్న అమెరికా
- ఇటీవల రష్యా నుంచి కొనుగోళ్లు తగ్గించిన భారత్
- 25 శాతం టారిఫ్ లు తగ్గించనున్నట్లు అమెరికా ఆర్థిక మంత్రి హింట్

పెన్ పవర్ డెస్క్:భారత్ పై అమెరికా అధ్యక్షుడు విధించిన టారిఫ్ లు తగ్గించే యోచనలో ఉన్నట్లు అగ్రరాజ్యం సంకేతాలు వెలువరించింది.

- మిగతా 2లో...



## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

- ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి
- యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ
- వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం

- మిగతా 2లో...

## ఎడిటర్ వ్యూ

# ప్రతీ చోటా జగనన్న సైన్యం... పక్కా వ్యూహం !

వైసీపీ అధినేత గత ఇరవై నెలలుగా తాను తెర వెనకన ఉంటున్నారు. పార్టీని ముందు పెడుతున్నారు. ప్రతీ ఆందోళనను పార్టీ నాయకులు చేసేలా చూస్తున్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం కాకుండా ఈ మధ్యన చేసిన ఆందోళన చాలా వరకూ సక్సెస్ అయింది. కోటి సంతకాల పేరుతో పార్టీలో కొంత చైతన్యం వచ్చింది. అయితే 2024లో ఓటమి తరువాత నుంచి జగన్ చేస్తున్నది చెబుతున్నదీ ఒక్కటే. పార్టీని పటిష్టంగా ఉంచాలని. పార్టీ బాగుంటేనే అంతా బాగుంటారు అని. అందుకే ఆయన కమిటీల మీదనే ఫుల్ ఫోకస్ పెట్టేశారు.

**బూత్ లెవెల్ నుంచి :**

ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ లెవెల్ నుంచి కమిటీలు వేయమని జగన్ ఆయా నియోజకవర్గం ఇంచార్జిలను కోరుతూ వస్తున్నారు. ఈ కమిటీలు కూడా కేవలం మొత్తం అనుబంధ సంఘాలతో కలిపి వేయమంటున్నారు. అంటే మహిళ, యువత, విద్యార్థి, కార్మిక, రైతు విభాగాలు అన్న మాట. ఇలా అధ్యక్షుడు ఒకరు, ఉపాధ్యక్షులు ఇద్దరు, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రటరీలు ఇద్దరు, కోశాధికారి ఈ విధానంలో కమిటీలు వేసుకుంటూ వెళ్తే బూత్ లెవెల్ లోనే కనీసంగా ఒక యాభై మంది దాకా క్యాడర్ కి పదవులు దక్కుతాయి, వారంతా అక్కడ పార్టీ సైన్యంగా ఉంటారు అని లెక్క వేస్తున్నారు. అక్కడ నుంచి వార్డు, అలాగే పంచాయతీ స్థాయి, మండలాలు, నియోజకవర్గాల దాకా ఈ కమిటీలు ఉంటాయి. దీంతో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసంగా 15 వేలకు తక్కువ కాకుండా జగనన్న సైన్యం తయారు అవుతుందని అంటున్నారు.

**పదవ వంతుగా :**

ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్లు కనీసంగా లక్షన్నర నుంచి రెండు లక్షల మంది దాకా ఉంటారు. ఆ లెక్కన తీసుకుంటే అందులో పదవ వంతుగా వైసీపీ సైన్యం ఉంటారు అన్న మాట. ప్రతీ పది మంది ఓటర్లకు ఒక వైసీపీ కమిటీ మెంబర్ అన్నట్లుగా వైసీపీ అధినాయకత్వ ఈ రాజకీయ నిష్పత్తిని ఎంచుకుంది. వీరు కనీసంగా అయిదుగురిని పార్టీ వైపు మళ్ళించినా లేక పార్టీ పక్షాన ఉంచుకున్నా ప్రతీ నియోజకవర్గంలో ఎనభై వేల ఓట్లుగా మారుతాయని ఆ మీదట ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో మరి కొంత యాడ్ అవుతుందని అధినాయకత్వం చేపట్టే పాదయాత్ర వంటి వాటితో ఇంకా ఆ నంబర్ పెరుగుతుందని మొత్తానికి నికరంగా ఒక లక్ష దాకా ఓట్లను ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంచుకోగలిగితే ఎన్నికల్లో ఎదురు ఉండదని వైసీపీ పక్కా ప్లాన్ తోనే కమిటీల మీద ఫుల్ ఫోకస్ పెడుతోంది అని అంటున్నారు.

**జగన్ విజన్ ఇదే :**

తాజాగా విజయనగరంలో జరిగిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సీనియర్ నేత కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ జగన్ విజన్ ని ప్రతీ వారూ తెలుసుకోవాలని అన్నారు. పార్టీకి లాభం కలగాలని పార్టీ గెలవాలని ఆయన కమిటీలను ఏర్పాటు చేయమని గట్టిగా కోరుతున్నారని అన్నారు. జగన్ మాట వింటే పార్టీకి తిరుగు ఉండదని స్వామి చెప్పడం విశేషం. ప్రతీ నియోజకవర్గంలో జగనన్న సైన్యం పెద్ద ఎత్తున తయారు చేయమని అధినేత కోరుతున్నారని ఆయన అన్నారు. అంతా కష్టపడి కమిటీలను వేయాలని ఇక బూత్ లెవెల్ దాకా పార్టీని తీసుకుని వెళ్తే కనుక కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని చెప్పారు.

**క్యాడరే లీడర్ :**

మరో వైపు భీమిలీలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వైసీపీ ఇంచార్జి మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కమిటీలు అన్నీ పూర్తి అయిన తరువాత క్యాడర్ ని తప్పకుండా గుర్తుంచుకుంటామని చెప్పారు. అంతే కాకుండా వారికే అన్ని విధాలుగా పెద్ద పీట వేస్తామని అంటున్నారు. ఇక కార్యకర్తలు అందరికీ ఐడెంటిటీ కార్డుతో పాటు ఇన్సూరెన్స్ కూడా చేయిస్తామని ఆయన చెప్పారు. అధినాయకత్వం క్యాడర్ కే అగ్ర తాంబూలం అని చెబుతోందని అందువల్ల పార్టీ అధికారంలోకి వస్తే క్యాడరే లీడర్ అని వైసీపీ నేతలు చెబుతున్నారు.

# అమెరికాలో మంచు తుపాను విలయతాండవం...

- మొదటి పేజి తరువాయి

దాదాపు 20 కోట్ల మందికి పైగా ప్రజలు శీతల వాతావరణం, మంచు హెచ్చరికల నీడలో జీవిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వాషింగ్టన్ డీసీతో పాటు అలబామా, జార్జియా, కెంటకీ, న్యూయార్క్, టెక్సాస్ సహా 16కు పైగా రాష్ట్రాలు ఇప్పటికే 'స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీ'ని ప్రకటించాయి.

ఆర్కిటిక్ ప్రాంతం నుంచి పోలార్ వోర్టెక్స్ కారణంగా దూసుకొస్తున్న అతి శీతల గాలులు, శక్తివంతమైన తుపాను వ్యవస్థతో కలవడంతో ఈ విపత్కర పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితంగా దేశంలోని తూర్పు భాగమంతా భారీ హిమపాతం, గడ్డకట్టే వర్షం (ఫ్రీజింగ్ రెయిన్), స్లీట్ (మంచుతో కూడిన వర్షం)తో అల్లకల్లోలంగా మారింది. ముఖ్యంగా సదరన్ ప్లెయిన్స్, లోయర్ మిసిసిపీ వ్యాలీ, టెన్నెస్సీ వ్యాలీ, ఆగ్నేయ రాష్ట్రాల్లో కొన్నిచోట్ల "విపత్తు స్థాయి"లో మంచు పేరుకుపోయే ప్రమాదం ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం (ఎన్‌డబ్ల్యూఎస్) హెచ్చరించింది. "ఇది చాలా తీవ్రమైన తుపాను" అని యూఎస్ వెదర్ ప్రిడిక్షన్ సెంటర్ వాతావరణ శాస్త్రవేత్త జాకబ్ ఆషర్‌మాన్ అభివర్ణించారు. ఈ మంచు తుపాను కారణంగా దేశవ్యాప్తంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. విమాన ప్రయాణాలపై తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ అవేర్ డేటా ప్రకారం, ఈ వారాంతంలో (శని, ఆదివారాలు) ఇప్పటివరకు 8,000కు పైగా విమానాలను రద్దు చేశారు. డెల్టా, అమెరికన్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్ వంటి ప్రధాన సంస్థలు ప్రయాణ హెచ్చరికలు జారీ చేసి, టికెట్ మార్పు రుసుములను రద్దు చేశాయి. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ కూడా టెక్సాస్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు పలు విమానాశ్రయాల్లో కార్యకలాపాలు నిలిచిపోవచ్చని హెచ్చరించింది. మంచు ప్రభావం కేవలం ప్రయాణాలకే పరిమితం కాలేదు. గడ్డకట్టే వర్షం కారణంగా విద్యుత్ తీగలపై అంగుళం మందం వరకు మంచు పేరుకుపోయే ప్రమాదం ఉంది. దీనివల్ల విద్యుత్ లైన్లు తెగిపోయి, చెట్లు కూలిపోయి సుదీర్ఘకాలం పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టెక్సాస్‌లో ఇప్పటికే దాదాపు 20,000 మంది, ఓక్లహోమా, ఆర్కాన్సాస్‌లలో వేలాది మంది విద్యుత్ లేకుండా ఇబ్బందులు పడుతున్నారు. 2021 నాటి విద్యుత్ సంక్షోభం నుంచి పాఠాలు నేర్చుకున్నామని, ఈసారి విద్యుత్ గ్రిడ్‌ను సిద్ధంగా ఉంచామని టెక్సాస్ అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఫీజుమా) దాదాపు 30 సహాయక బృందాలను సిద్ధంగా ఉంచింది. ఆహారం, దుప్పట్లు, జనరేటర్లను కీలక ప్రాంతాలకు తరలించింది. పలు రాష్ట్రాల్లో నేషనల్ గార్డ్ దళాలను మోహరించారు. వాషింగ్టన్ డీసీ మేయర్ మురియల్ బౌజర్ మాట్లాడుతూ, "మేము అధికారికంగా స్నో ఎమర్జెన్సీ, స్టేట్ ఆఫ్ ఎమర్జెన్సీని ప్రకటించాం" అని తెలిపారు. చికాగోలో పాఠశాలలకు సెలవులు ప్రకటించగా, లూసియానాలో కార్నివాల్ పరేడ్‌లు, నాష్‌విల్లేలో పలు కార్యక్రమాలు రద్దయ్యాయి.

ఈ తుపాను సోమవారం వరకు కొనసాగి, న్యూయార్క్, బోస్టన్ వంటి ప్రధాన నగరాలపై ప్రభావం చూపనుంది. తుపాను తగ్గుముఖం పట్టినా, ఆ తర్వాత కూడా అత్యంత శీతల గాలులు, ప్రమాదకరమైన వాతావరణం కొనసాగుతుందని, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# సినీ గ్లామర్ తో రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదు

- మొదటి పేజి తరువాయి

ఎన్నికలకు వెళ్లడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని ఆయన గుర్తుచేశారు.

ఇక జాతీయ రాజకీయాల విషయానికి వస్తే, ప్రస్తుతం దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోదీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా బలపడుతోందని చెప్పారు. రాబోయే రోజుల్లో పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వమే చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై కూడా ఆయన స్పందించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందని తెలిపారు. ఆర్థిక భారం తగ్గించే క్రమంలోనే సీఐఎస్ఎఫ్ బలగాల ఉపసంహరణ జరిగిందని వివరణ ఇచ్చారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహించనున్నారని వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు.

# భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

- మొదటి పేజి తరువాయి

మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని

ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# 40 ఏళ్లుగా గర్భం మోసిన మహిళ.. 82 ఏళ్ల వయసులో నొప్పులు.. కట్ చేస్తే!



మాతృత్వం అనేది పెళ్లి అయిన ప్రతి ఒక్క మహిళ కల. ఏడు నెలలు లేదా తొమ్మిది నెలలు మోసి పండంటి బిడ్డకు జన్మనిస్తుంది తల్లి. ఇక ఆ బిడ్డను అల్లారు ముద్దుగా అపురూపంగా చూసుకుంటూ జీవితం ధన్యం చేసుకుంటూ ఉంటుంది. అయితే ఇక్కడ ఒక మహిళ ఏడు కాదు తొమ్మిది కాదు ఏకంగా 40 ఏళ్ల పాటు గర్భవతిగా ఉండి.. చివరికి 82 సంవత్సరాల వయసులో నొప్పులు రావడంతో హాస్పిటల్ కి వెళ్ళింది. పరీక్షించిన వైద్యులు అసలు విషయం తెలుసుకొని ఆశ్చర్యపోయారు. మరి 40 ఏళ్ల పాటు ఆ తల్లి తన గర్భంలో బిడ్డను మోసి.. 82 సంవత్సరాల వృద్ధాప్యంలో నొప్పులు రావడం ఏంటి? ఇది నిజంగా నిజమేనా? కనీసం ఈ విషయం ఆమెకు కూడా తెలియలేదా? అని కొంతమంది ఆశ్చర్యపోతున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. సాధారణంగా కొన్ని కొన్ని సంఘటనలు నమ్మశక్యం కానీ నిజాలుగా మారుతున్న వేళ. ప్రతి ఒక్కరు ఆశ్చర్యంతో నోరెళ్ళబడుతున్నారు. అదెలా సాధ్యమనే ఆలోచనలో పడిపోతున్నారు. అలాంటి ఒక సంఘటనకు సంబంధించిన వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. ప్రస్తుతం ఒక మహిళ వయసు 82 సంవత్సరాలు. ఒక్కసారిగా భరించలేని కడుపునొప్పి రావడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆమెను హాస్పిటల్ కి తీసుకెళ్లారు. ఆమెను పరీక్షించిన వైద్యులు లోపల కణితి ఉంటుందని భావించారు. కానీ స్కానింగ్ తర్వాత అసలు విషయం తెలిసి ఆశ్చర్యపోయారు. కారణం ఆమె శరీరంలో 40 సంవత్సరాలకు పైగా ఒక కాల్సిఫైడ్ గర్భస్థ శిశువు ఉంది. అంటే 40 సంవత్సరాలుగా ఆమె గర్భవతి అన్నమాట. ఈ అరుదైన పరిస్థితిని వైద్య పరిభాషలో లిథోపెడియన్ లేదా స్టోన్ బేబీ అని పిలుస్తారు. అంటే గత 40 ఏళ్ల క్రితం ఆ మహిళకు ఎక్టోపిక్ గర్భం ఏర్పడిందట . అంటే గర్భస్థ శిశువు గర్భం లోపల కాకుండా గర్భం బయట అభివృద్ధి చెందడం.. దీని కారణంగానే ఆ మహిళకు పురిటి నొప్పులు అందరి లాగే రావడం , బిడ్డను కనడం వంటి పరిస్థితి ఎదురు కాలేదు.

పైగా ఈ సంక్రమణను నిరోధించడానికి అనుగుణంగా ఆమె శరీరం గర్భస్త శిశువును క్యాల్షియంతో ఆవరించి ఒక రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసిందట. ఫలితంగా శిశువు గర్భాశయం వెలుపలి భాగంలో ఒక మమ్మీ సైడ్ రూపంగా మారి నిశ్శబ్దంగా ఉండిపోయింది. అందుకే ఎటువంటి గర్భస్థ లక్షణాలను కూడా కనబరచలేకపోయింది. నిజానికి ఇలాంటి సంఘటనలు చాలా అరుదుగా మాత్రమే జరుగుతాయట. వైద్య చరిత్రలో ఇప్పటివరకు కేవలం 300 కేసులు మాత్రమే గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. ఇకపోతే ఈ విషయం ఎక్కడ? ఎప్పుడు? ఎవరిలో జరిగింది అనే పూర్తి వివరాలు మాత్రం లేవు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్ అవ్వడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఏది ఏమైనా ఇలాంటి సంఘటనలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.

## బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉంది

- మొదటి పేజి తరువాయి

ఆయన మాట్లాడుతూ... ఆడపిల్లలను కేవలం కాపాడుకోవడమే కాదు, వారిని ఉన్నత విద్యావంతులుగా, ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులు, సమాజం అందరిపైనా ఉందన్నారు.

బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు వంటి వాటికి గురికాకుండా కాపాడటం అత్యంత కీలకమని చెప్పారు. బాలికల హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు మాత్రమే కాదు... అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా భాగస్వాములేనని మంత్రి గుర్తు చేశారు. బాలికల భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరించారు.

## భారత్ పై తగ్గనున్న ట్రంప్ టారిఫ్ లు..!

- మొదటి పేజి తరువాయి

రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నందుకు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై 25 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రతీకార సుంకాలు 25 శాతం కలిపి మొత్తంగా మన దేశంపై 50 శాతం సుంకాలు విధించారు. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వస్తుసేవలపై ట్రంప్ ప్రభుత్వం 50 శాతం సుంకాలు వసూలు చేస్తోంది. అయితే, ఇటీవల రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించింది. దీంతో అమెరికా సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ విషయాన్ని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

## విదేశాల్లో భారత్ 'వాంటెడ్'.. రెండేళ్లలో 70 మంది గుర్తింపు

- మొదటి పేజి తరువాయి

ముమ్మరంగా కొనసాగుతుందని వెల్లడించింది. అదే సమయంలో ఇతర దేశాలు వెతుకుతున్న 203 మంది నిందితులు భారత్‌లో ఉన్నారని ఈ నివేదిక పేర్కొంది. పరారీలో ఉన్న వారిని విదేశాల్లో ఇంత పెద్ద మొత్తంలో గుర్తించడం గత దశాబ్ద కాలంలో ఇదే మొదటిసారి అని తెలిపింది.

వాంటెడ్ జాబితాలో ఉన్న వారిలో 27 మంది గత సంవత్సరం విదేశాల నుంచి తిరిగి వచ్చారని భారత ప్రభుత్వం వెల్లడించింది. సీబీఐ కేసులకు సంబంధించి ఏడాది వ్యవధిలో 74 రొగేటరీ లెటర్స్ పంపించినట్లు తెలిపింది. దర్యాప్తునకు సహకరించాలని విదేశీ న్యాయస్థానాలకు రాసే లేఖను రొగేటరీ లెటర్స్ అంటారు. ఈ లేఖల్లో 54 సీబీఐ, మరో 20 రాష్ట్ర దర్యాప్తు బృందాలు రాసినట్లు పేర్కొంది.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ... ఇద్దరు మావోలు అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

ఇన్ స్ట్రక్టర్ మీసాల సాల్మన్ అలియాస్ సంతోశ్ నాగరాజు, డీవీసీఎం అయిన ఆయన భార్యను నాగర్ కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. అచ్చంపేటకు వచ్చిన వీరు... మావోయిస్టు ఫ్రంట్ సంస్థల నేతల సాయంతో మావోయిస్టు కార్యకలాపాలను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు మహబూబ్ నగర్, నల్లమల ప్రాంతాల్లో మావోయిస్టులకు సహకరిస్తూ, వారికి ఆశ్రయం కల్పిస్తున్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో సివిల్ లిబర్టీస్ కమిటీ జాయింట్ సెక్రటరీ జక్క బాలయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ కో-కన్వీనర్ ఎడ్ల అంబయ్య, మంశెట్టి యాదయ్య ఉన్నారు. ఎర్టిగా కారులో మన్ననూరు నుంచి అచ్చంపేటకు వెళుతున్న సమయంలో వీరిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

## కూటమి పక్కన పెట్టింది...వైసీపీ షాక్ ఇచ్చేసింది

వైసీపీ అధికారంలోకి వచ్చాక గ్రామ వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది. అంతే కాదు ఏకంగా రెండు లక్షల డెబ్బై వేల మంది దాకా వాలంటీర్లను తీసుకుంది. వీరికి గౌరవ వేతనంగా అయిదు వేల రూపాయలను ఇచ్చింది. వీరిని ప్రతీ యాభై కుటుంబాలకు బాధ్యులుగా చేసింది. ఆ విధంగా వీరు తమకు రాజకీయంగా ఉపయోగపడతారు అని భావించింది. కానీ విషయం చూస్తే మొత్తానికి మొత్తం బూమరాంగ్ అయింది.

**రెండింటికీ చెడి :**

వాలంటీర్లను తీసుకుని వచ్చి వైసీపీ పార్టీ నాయకులను క్యాడర్ ని పూర్తిగా పక్కన పెట్టేసింది. అన్నీ వారే చూస్తారు అని ధీమా పడింది. తీరా ఎన్నికల సమయంలో ఈసీ తీసుకున్న నిర్ణయంతో వాలంటీర్లు అంతా సైడ్ అయిపోయారు. మరో వైపు కూటమి నేతలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారు వైసీపీని వదిలేసి ఆ వైపుగా పనిచేసారు. కూటమి అధికారంలోకి వస్తే పది వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తామని ఇచ్చిన హామీతో వైసీపీని వారే ఓడించేశారు. ఇలా వైసీపీ వ్యూహాలు రెండిందాలుగా చెడిపోయి ఎన్నడూ లేని విధంగా భారీ పరాజయాన్ని మూటకట్టుకుంది.

**కొన్నాళ్ళు ఆందోళన :**

వాలంటీర్లు అయితే కూటమి అధికారంలోకి వచ్చిన కొత్తల్లో కొన్నాళ్ళ పాటు ఆందోళనలు నిర్వహించారు. తమకు పది వేల రూపాయల వేతనం ఇస్తామని చెప్పారని తమను విధులలోకి తిరిగి తీసుకోవాలని వారు కోరారు. అయితే వారి సేవలను 2023 ఆగస్టు నుంచే వైసీపీ ప్రభుత్వం రెన్యూవల్ చేయలేదని టెక్నికల్ సాకులు చూపించి కూటమి ప్రభుత్వం పక్కన పెట్టేసింది. అదే సమయంలో నెలవారీగా అందించే సామాజిక పెన్షన్లను కూడా సచివాలయ ఉద్యోగుల చేత అందిస్తోంది. ఈ క్రమంలో వాలంటీర్ల సేవలు అందడం లేదని ఎవరూ అనుకోవడం లేదు, క్రమంగా వారి గురించి కూడా అంతా మరచిపోయారు.

## కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీలు & దివ్యాంగుల ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి



జనవరి 24 : స్థానిక పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీల కోసం మరియు దివ్యాంగుల కోసం యథాతథంగా ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. గత నెల నుంచీ ప్రతి నెలా నాలుగో శనివారం ఎస్సీ, ఎస్టీలతో పాటూ దివ్యాంగులకు సైతం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు కళానాటక రంగాన్ని కాపాడుకోవాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 24 : నరసరావుపేట పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాలులో నెలవారి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సాంస్కృతిక నాటికలు, వినోదాత్మక కార్యక్రమాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగువారి గొప్ప సంస్కృతి, సంప్రదాయాలతో పాటు కళానాటక రంగాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండన్నారు.

నేటి సమాజంలో యువతను మంచి మార్గంలో నడిపించడంలో కళలకు విశేష పాత్ర ఉందని, నాటకాలు, జానపద కళారూపాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అలాంటి కళారూపాలకు ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం కొనసాగుతుందని, కళాకారుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జబర్దస్త్ కార్యక్రమానికి చెందిన యాక్టర్లు ప్రదర్శించిన నాటికలు, హాస్య కార్యక్రమాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ కార్యక్రమాలను ఆస్వాదిస్తూ చప్పట్లతో ఉత్సాహపరిచారు. కార్యక్రమ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందిస్తూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహించడం ద్వారా ప్రజల్లో కళలపై ఆసక్తి మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్త, ప్రజాప్రతినిధులు, సాంస్కృతిక సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు







# కార్యాలయంలో ఏసీబీ దాడులు

**-రూ.3 లక్షలు లంచం తీసుకుంటూ డిఆర్వో మురళి అరెస్ట్**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 24 : పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించారు. క్యాటరింగ్ బిల్లుల మంజూరుకు లంచం డిమాండ్ చేసి, తీసుకుంటూ డిఆర్వో మురళి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న డిఆర్వో మురళి, రూ.26 లక్షల విలువైన క్యాటరింగ్ బిల్లులు మంజూరు చేయడానికి లంచం ఇవ్వాలని సంబంధిత వ్యక్తిని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు ముందస్తు ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఉచ్చుపెట్టగా, కలెక్టర్ కార్యాలయంలోనే రూ.3 లక్షలు లంచం తీసుకుంటున్న సమయంలో డిఆర్వో మురళిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం మొత్తాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి, డిఆర్వో మురళిని అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. మరింత విచారణ కొనసాగుతోందని, ఈ కేసులో ఇతరుల పాత్రపై కూడా దర్యాప్తు చేస్తామని వారు వెల్లడించారు. ఈ ఘటనతో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలకలం రేగింది.

# భూ కబ్జాదారుల నుండి ప్రాణ రక్షణ కల్పించండి...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 24.

పలకలూరు పరిధిలోని తన 9 ఎకరాల భూమిని కబ్జా చేసిన కబ్జాదారుల నుండి తనకు, భూమిని స్వాధీనం చేసి ప్రాణ రక్షణ కల్పించాలని భూ యజమాని ఇమ్మడి రామారావు అభ్యర్థించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీ వాత్సవాన్ని కుటుంబీకులతో కలిసి వినతి పత్రం అందించారు. అలాగే జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. ఈ సందర్భంగా రామారావు మీడియాతో మాట్లాడారు. తనకు 1953 నుండి తన తండ్రి పేరు మీద పెద్ద పలకలూరు పరిధిలోని మూడు సర్వే నెంబర్లలో 9 ఎకరాల భూమి ఉందన్నారు. ప్రస్తుతం భూమి విలువ 50 నుండి 60 కోట్ల వరకు పలుకుతుందని చెప్పారు. అయితే 2017 వరకు తన భూమికి అడంగల్ ఉండేదని ఆ తర్వాత ఆన్లైన్ నుండి తొలగించారని అన్నారు. అనంతరం తాను ఇదే విషయమై అప్పటి స్థానిక ఎమ్మార్వో లను, ప్రస్తుత ఎమ్మార్వో వెంకటేశ్వరావును కలిసి తన స్వాధీన పత్రాలను, అడగల్ పత్రాలను సమర్పించి ,తన పేరు మీద భూమిని ఆన్లైన్ చేయాలని కోరానన్నాను. అయితే స్థానిక ఎమ్మార్వో తో పాటు అంతకుముందు వారంతా కలిసి ఆ భూమి ఆలపాటి రాజా అనే ప్రజా ప్రతినిధి పేరుమీద ఉందని, తన పేరు మీదకి రావాలంటే 50 లక్షలు నుంచి కోటిన్నర వరకు ఇవ్వాల్సిందేనని తెగించి చెప్పారన్నారు. దాంతో తాను అంత ఇచ్చుకోలేనని కూలి పనులు చేసుకుంటున్నానని చెప్పిన గాని, పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇదే విషయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్కు ,జిల్లా ఎస్పీకి విన్నవించి న్యాయం చేయాలని అభ్యర్థించానన్నారు. ఎస్పీ జోక్యం చేసుకొని తన కోట్ల విలువ చేసే భూమిని కబ్జాదారుల నుండి విముక్తి కల్పించాలని ,తనకు న్యాయం చేయాలని కోరారు. తన భూమిని కబ్జా చేసిన విషయాన్ని ప్రశ్నిస్తే తనను చంపుతామంటూ బెదిరిస్తున్నారని, ప్రాణాల చేతిలో పెట్టుకొని బయట బతుకుతూ ఉన్నానని ఈ పరిస్థితి నుండి ఎస్పీ గారు నాకు తనకు రక్షణ కల్పించాలని కోరుతున్నామన్నారు. న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణ్యమని రామారావు వాపోయారు. తన భూమిని తన భూమిని కబ్జా చేసిన కబ్జాదారుల నుండి భూమిని విముక్తి చేసే, న్యాయం చేయాలనిరామారావు కన్నీటి పర్యంతమయ్యారు



# ఎడ్లపాడులో జాతీయ బాలిక దినోత్సవం...

**బాల్యవివాహాల నిషేధ చట్టం-2026పై అవగాహన...**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 24:

ఎడ్లపాడు : రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ గుంటూరు ఆదేశాల మేరకు చిలకలూరిపేట మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే. నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని ఎడ్లపాడులోని సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు బాల్యవివాహాల నిషేధ చట్టం-2026 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండకముందే ఆడపిల్లలు, 21 సంవత్సరాలు పూర్తి కాకముందే బాలురకు వివాహాలు చేయడం చట్టవిరుద్ధ నేరమని నరేంద్ర రెడ్డి వివరించారు. సమాజంలో ఆడపిల్లలను, అబ్బాయిలను వ్యత్యాసం చూపకూడదని, ఆడపిల్లలు ఏ రంగంలోనైనా ముందంజలో అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లలపై అగత్యాలు, అత్యాచారాలు పెరుగుతున్నాయి కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని వాటి కోసం కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను అందిస్థలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పి. వెంకటేశ్వరరావు, ఎమ్మెల్ఎస్సి మెంబర్ టి. రామాంజనేయులు, ప్యానల్ లాయర్ ఎం. భాను ప్రసాద్, ఎడ్లపాడు ఏఎస్ఐఎస్కే ఇస్మాయిల్ కాలేజీ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ జ్ఞానమేరి, పారాలిగల్ వాలంటీర్లు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వెల్లటూరు పాఠశాలలో నమునా ఎన్నికలు




భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 24:
జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా "గ్రామ అభివృద్ధికి మొదటి అడుగుబిఓటు ప్రజాస్వామ్యానికి పునాది"అంటూ పాఠశాలలో మాక్ ఎలక్షన్ కార్యక్రమం ను జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ మాక్ ఎలక్షన్ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించటం జరిగినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అరుణ కుమారీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఓటరు నమోదు,నామినేషన్ ప్రక్రియ,ప్రచారం, పోలింగ్,బ్యాలెట్ ద్వారా ఓటు వేయడం,ఓట్ల లెక్కింపు వంటి ఎన్నికల ప్రక్రియలను ప్రత్యక్షంగా అనుభవించారు.దీని ద్వారా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు స్పష్టంగా అవగాహన చేసుకున్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి మురళి మోహన్, పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారని తెలిపారు.మాక్ ఎన్నికలలో వి.మనోజ్ గ్రామ సర్పంచిగా గెలుపొందాడని,వైస్ సర్పంచ్ గా పి ప్రమీల విజయం సాధించారనీ తెలిపారు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, "విద్యార్థుల్లో చిన్నతనం నుంచే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనే భావన కలగడం కోసం,ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని 'ప్రతి ఓటు విలువైనది', 'నా ఓటు నా భవిష్యత్' వంటి నినాదాలతో ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పారు.చివరగా,జాతీయ ఓటర్ల దినోత్సవం సందేశాన్ని విద్యార్థులందరికీ తెలియజేస్తూ, భవిష్యత్తులో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో శైలజ,శివరామ కృష్ణ, కుటుంబరావు,ఎస్టేట్ బాబు,ఆషా లత, బేబీ,విజయ లక్ష్మీ,రాణి, వెంకటస్వామి,కిషోర్, పోతురాజు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో మహాశివరాత్రి ప్రభ సంబరాలు ప్రారంభం

## -సంబరాలును ప్రారంభించిన రెబల్స్ యూత్ కుర్రాళ్ళు





నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 24 : నరసరావుపేట లో పాండురంగస్వామి గుడి పక్కసందులో రెడ్ల బజార్ లో రెబల్స్ యూత్ ప్రభ కు నిన్న సాయంత్రం, అనగా శుక్రవారం ది 23-1-2026న, ప్రభ పనులను శుభప్రదంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రెబల్స్ యూత్ కమిటీ కమిటీ సభ్యుల మరియు మహిళా మణులు సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించాము. ప్రభ పనుల ప్రారంభంలో భాగంగా కొత్త గడపకు పసుపుకుంకుమ, పూలు సమర్పించి హారతులు ఇచ్చి దైవ ఆశీస్సులతో శుభారంభం చేయడం జరిగింది. అనంతరం కొబ్బరికాయలు కొట్టి, ప్రసాదాలను అందరికీ పంచడం జరిగింది. ప్రభ పనులు నిరాటంకంగా విజయవంతంగా పూర్తవ్వాలని ప్రార్థిస్తూ, ఈ దైవ కార్యక్రమానికి సహకరించిన కమిటీ మహిళా మణులకు, సభ్యులకు మరియు మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ శుభకార్యాన్ని ప్రపంభించిన సభ్యులు వీరవల్లి వరప్రసాద్, వీరవల్లి వంశీ, బాను, వి. చేతన్య పాటిమళ్ళ ఆంజనేయ ప్రసాద్, తోట కిషోర్, జులకంటి సందీప్, కంధకట్ల శ్యామ్, కోట హరీష్ కుమార్, సాయి చందు, వీరవల్లి పృథ్వి వెంకటేష్, జవ్వాజి. వెంకటేష్, తవ్వ మణి, నరేష్, అశోక్, హాజరై వారి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి కార్యక్రమన్ని ప్రారంభించారు..

# కోటప్పకొండ తిరుణాళ్ళ నేపథ్యంలో పారిశుధ్య పనుల పరిశీలన

## -స్వచ్ఛ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా 13వ వార్డులో పారిశుధ్య పనుల పరిశీలించి న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

## -మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ తిరుణాళ్ళ నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 24: స్వచ్ఛ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణంలోని 13వ వార్డులో చేపడుతున్న పారిశుధ్య పనులను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వీధుల్లో పారిశుధ్య పరిస్థితులు, చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, రోడ్లపై పేరుకుపోయిన మురుగు నీటి తొలగింపు వంటి అంశాలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.రానున్న మరో 20 రోజుల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోటప్పకొండ తిరునాళ్ల మహోత్సవం జరగనున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, పట్టణంలో పరిశుభ్రత, సుందరీకరణ పనులు మరింత ముమ్మరంగా చేపట్టాలని మున్సిపల్ అధికారులులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లు, కాలువలు, ప్రజా ప్రదేశాలు పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని తెలిపారు. కోటప్పకొండ తిరుణాళ్ళ నేపథ్యంలో పట్టణంలో చేపడుతున్న సుందరీకరణ పనులు, సెంటర్ విద్యుత్ లైటింగ్, రోడ్డు పక్కన మొక్కల నాటకం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అయన సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని శానిటరి ఇన్స్పెక్టర్ రామకోటయ్యను మరియు అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తిచేయాలని, ప్రతిరోజూ పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని 11వ వార్డులో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్, క్రాంతి, అంకమ్మ చౌదరి, లావు రవి సిబ్బంది, పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 24:
పోలీస్ కవాతు మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ శనివారం పరిశీలించారు. అధికారులతో అక్కడే సమావేశమయ్యారు. ఏర్పాట్లపై ఆరా తీశారు. పోలీస్ కవాతు మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని మార్గం నిర్దేశం చేశారు. జిల్లాలో జరిగే వేడుకలు వైభవంగా ఉండాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, అధికారులు, ప్రజలు, చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంగణమంతా మువ్వెన్నెల జెండాలు రెపరెపలాడాలని, అందుకొరకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అతిథులు, చిన్నారులకు స్నాక్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో ప్రగతిని చాటేలా శకటాలు, స్టాల్స్ ప్రదర్శన ఉండాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 26 సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమం రద్దు

## -జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 24:
జనవరి 26 వ తేది సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు, పత్రికా ముఖంగా తెలియజేశారుకావున ఫిర్యాదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ తెలిపారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి..

## -.ఐదవ అదనపు సివిల్ జడ్జి లత...




బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 24.
గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సాయి కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు బ్రాడిపేటలోని మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఐదవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) లత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం ను పురస్కరించుకుని మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న సైబర్ నేరాలు అనే అంశంపై విద్యార్థులు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు.
ఈ సదస్సులో న్యాయమూర్తి లత మాట్లాడుతూ, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల అధిక వినియోగం వల్ల విద్యార్థులు తెలియకుండానే సైబర్ నేరాలకు ఎలా గురవుతున్నారో ఉదాహరణలతో వివరించారు. విద్యార్థినులు తమ కుటుంబానికి ఎంత ముఖ్యమో గుర్తించి బాధ్యతగా మెలగాలని సూచించారు. యుక్త వయస్సులో ఉండే ఆకర్షణలు, సామాజిక మాధ్యమాల ప్రభావం వలన వచ్చే ప్రమాదాలపై అవగాహన కలిగి, వీటికి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.
సామాజిక మాధ్యమాలను అవసరానికి పరిమితంగా మాత్రమే ఉపయోగించాలని, మితిమీరిన వినియోగం అనర్థాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఎవరితోనూ వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను షేర్ చేయకూడదని, ఆన్‌లైన్‌లో తెలియని వ్యక్తులతో పరిచయాలు, చాటింగ్ చేయడం ప్రమాదకరమని తెలియజేశారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటే లాభాలు ఉంటాయని, దుర్వినియోగం చేస్తే జీవితంపై తీవ్రమైన ప్రభావాలు పడతాయని స్పష్టం చేశారు.
విద్యార్థి దశలో చదువులపై ఏకాగ్రత పెట్టి, ఉన్నత విద్య సాధించి, జీవితంలో మంచి స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, గురువులకు, తమ ప్రాంతానికి మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ధైర్యంగా ముందుకు సాగుతూ, సురక్షిత వాతావరణంలో ఉండి తమను తాము రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానిని సాధించేందుకు నిరంతర కృషి చేయాలని సూచించారు. నేటి కాలంలో సెల్‌ఫోన్ వినియోగం అధికంగా పెరిగిందని, సెల్‌ఫోన్లకు దూరంగా ఉన్నప్పుడే విద్యార్థులు తమ లక్ష్యాలపై పూర్తి దృష్టి సారించగలరని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ , అరండల్పేట ఎస్.ఐ. ఏడుకొండలు , కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ వ్యాప్తంగా సాంబన్న జన్మదినోత్సవ వేడుకలు

## -క్యాంపు కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం-ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

## -వేడుకలకు సిద్ధమవుతున్న గ్రామాలు -నియోజకవర్గ వ్యాప్తంగా సాంబన్న సంబరం



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 24:
పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబన్న జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 26 సోమవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన వేడుకలు జరగనున్నాయి.ప్రజా నాయకుడుప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని చాటేలా ఈ వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని కార్యకర్తలు నిర్ణయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఏలూరి చారిటబుల్ ట్రస్ట్,నోవా అగ్రి గ్రూప్స్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పేదలు, వృద్ధులు, కూలీలకు ఉపయోగపడేలా ఉచిత మెగా కంటి వైద్య శిబిరంను కూడా నిర్వహించనున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించనున్నారు.రక్తదాన శిబిరాన్ని యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేసి మానవతా విలువలను చాటాలని యువత నేతలు పిలుపునిచ్చారు.జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని గ్రామాలన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఫ్లెక్సీలు, బ్యానర్లతో గ్రామాలు సర్వాంగ సుందరంగా అలంకరించబడ్డాయి. గ్రామ గ్రామాన సభలు, సేవా కార్యక్రమాలు, అభిమానుల సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.ప్రజాసేవే లక్ష్యంగా, అభివృద్ధే దిశగా సాగుతున్న సాంబన్న నాయకత్వానికి గుర్తింపుగా ఈ వేడుకలను జరుపుకుంటున్నామని కార్యకర్తలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. మొత్తానికి నియోజకవర్గ వ్యాప్తంగా "సాంబన్న సంబరం" పండుగలా జరగనుండగా, సేవా కార్యక్రమాలే ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. దేవాలయాలు,మసీదు, చర్చిలలో పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించనున్నారు. గ్రామ గ్రామాన అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు నాయకులు కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. పర్చూరు ప్రగతి బాటగా మార్చిన సాంబన్నకు శుభాకాంక్షలు వెల్లివెత్తనున్నాయి.

# స్వచ్ఛతకు నాందిడ బాపట్లలో స్వచ్ఛ రథం ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 24:
బాపట్ల మండల స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, సుపరిపాలనకు నిదర్శనం. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు మార్గం చెత్త నుంచి సంపద సృష్టించడం. ఇంట్లో ఉన్న వ్యర్థాలు ఇస్తే, ఉపయోగపడే వస్తువులు ఇస్తున్న స్వచ్ఛ రథం ప్రగతి పథంలో పయనిస్తోందిని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇంటింటా ఉత్పత్తి అయ్యే పొడి చెత్తను స్వచ్ఛ రథం ద్వారా సేకరించి, పునర్వినియోగానికి పంపడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల అభివృద్ధికి సాధ్యమవుతుందన్నారు. ఈ రోజు నుంచి బాపట్ల నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు స్వచ్ఛ రథం సేవలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. స్వచ్ఛ రథం ద్వారా ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ బాటిళ్లు, మందు బాటిళ్లు, స్టీల్ వస్తువులు, అల్యూమినియం తదితర పొడి చెత్తను అందజేయవచ్చని చెప్పారు. చెత్తను అందజేసిన వారికి అవసరమైన



సరుకులు అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత పెరగాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో సేవల పై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, ఆర్.డి.ఓ. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం చైర్మెన్ తులసీ కుమారి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు మరియు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు

# మహిళా కానిస్టేబుల్ జయశాంతిని సత్కరించిన హోంమినిస్టర్ అనిత...





బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 24.
విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మహిళా కానిస్టేబుల్, సోదరి జయశాంతి ని, వారి కుటుంబసభ్యులను కలవడం సంతోషాన్నిచ్చింది. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే మన పోలీస్ సోదరీమణుల పట్ల నాకు ఎప్పుడూ ప్రత్యేక గౌరవం ఉంటుంది. సంక్రాంతి పండుగ సమయంలో కాకినాడ కెనాల్ రోడ్డులో చేతిలో చంటిబిడ్డతో ట్రాఫిక్ క్లియర్ చేయడంతో పాటు అంబులెన్స్ కు దారి ఇచ్చేందుకు కృషి చేసిన మహిళా కానిస్టేబుల్ జయశాంతి ని ఫోన్ లో అభినందించడం జరిగింది. ఆ సమయంలో నన్ను కలవాలన్న ఆకాంక్షను తెలియజేయగా. ఈ రోజు విజయవాడ క్యాంప్ కార్యాలయంలో కలిసి, జయశాంతిని సత్కరించడం జరిగింది. మన రక్షణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి పోలీస్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది.

# పిల్లి మాణిక్యరావుకు టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఖలీలుద్దీన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 24,
గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యరావును రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ ఆధ్వర్యంలో టిడిపి మైనార్టీ సెల్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించబడగా, పార్టీ పటిష్టత, భవిష్యత్తు కార్యాచరణపై కీలక చర్చలు జరిగాయి.
ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ మాట్లాడుతూ, పిల్లి మాణిక్యరావు వంటి అనుభవజ్ఞుడు గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని అన్నారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన, పార్టీ సిద్ధాంతాలపై అచంచల విశ్వాసం కలిగిన నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉందని ప్రశంసించారు. గుంటూరు జిల్లా రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని, ఇక్కడ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడంలో పిల్లి మాణిక్యరావు కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, మైనార్టీ వర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ కాలం నుంచే మైనార్టీలకు సముచిత గౌరవం, అవకాశాలు కల్పించిన పార్టీగా టిడిపి ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. రానున్న రోజుల్లో మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ, తనపై పార్టీ అధిష్టానం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా, అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. ముఖ్యంగా మైనార్టీ వర్గాల



సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లి మాణిక్యరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ నాయకులు హాజీ లాల్ వజీర్, షేక్ బాజీ మాస్టారు కె ఇ హుసేన్, తదితరులు పాల్గొన్నారు

# ఎడ్లపాడు మండలంలోని పొలాల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ..

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 24:
ఎడ్లపాడు: మండల పరిధిలోని పంట పొలాలను శనివారం కమిషనర్ మరియు వ్యవసాయ సంచాలకులు డాక్టర్.మనజీర్ జిలాని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎడ్లపాడు గ్రామంలో సెనగ, మొక్కజొన్న, మిరప తదితర పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. సెనగ, మొక్కజొన్న పంటల పెట్టుబడి, ఎరువులు, పురుగుమందుల వాడకం, కవుల ఖర్చు, దిగుబడి అంచనా, మార్కెట్ ఇబ్బందులు వంటి అంశాల గురించి రైతుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పంట నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి తగిన సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే పంట నష్టపరిహారం, మద్దతు ధర, పంట బీమా, వివిధ రాయితీలు వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు



పంట నమోదు ద్వారా కలుగుతాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు, నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఏ.హరి ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్. అనుపమ, ఉప్పలపాటి శ్రీనివాసరావు తదితర రైతులు పాల్గొన్నారు

# "171.2 కిలోల గంజాయితో ఇదురు వ్యక్తుల అరెస్టు

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 24:
విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను వివరించిన ---
జిల్లా ఎస్పీ ఆత్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్న గంజాయి కి సంబంధించి ఈరోజు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్., జిల్లా పోలీస్ పెరేడ్ మైదానం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వివి నాయుడు, అడిషనల్ ఎస్పి ఏ ఆర్ బి.సత్యనారాయణ , గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాసరావు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.
జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వంటి వానవాళు జిల్లాలో కనబడకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నారు.
కృష్ణా జిల్లా పోలీసులు. అందులో భాగంగా ఎక్కడికక్కడ వాహన తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నారు.
హనుమాన్ జంక్షన్ సీఐ యల్. రమేష్ ఆత్కూరు ఎస్సైకి రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు 23-01-2026 తేదిన సుమారు రాత్రి 09.00 గంటలకు చిన్నవుటపల్లి, మధుఖాన్ కటింగ్ దగ్గరలో వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా ఇద్దరు వ్యక్తులు ఇూ్రా39ఖూ 4715 ఐచర్ వ్యాన్ ను చిన్నవుటపల్లి, మధుఖాన్ కటింగ్ సమీపానికి వచ్చుసరికి పోలీస్ వారిని చూసి వ్యాన్ ను మధుఖాన్ ఇండస్ట్రీస్ రోడ్ వైపుకి త్రిప్పుకుని పారిపోతూ ఉండడాన్ని వాహనని తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై సిబ్బంది గమనించారు. ఎస్సై తన సిబ్బంది సహాయంతో ఇద్దరినీ పిన్నమనేని హాస్పిటల్ వెనుక వైపు, ఆదిత్య వెంచర్స్, గంగనమ్మ గుడి దగ్గరలో పట్టుకొని తనిఖీ చేసి వారివద్ద నుండి సుమారు 171.2 కేజీస్ గంజాయిని, రెండు సెల్ ఫోన్ లు, ఐచర్ వ్యాన్ ను స్వాధీనం చేసుకున్నారు.

**ముద్దాయిల వివరాలు...**

1 . ఎ వన్. హనుమంతు దుర్గా ప్రసాద్, ఇూ/38ఎతీం, గాజువాక, విశాఖపట్నం
2 . ఇూ2. సయ్యద్ ముబారక్ ఏ బషీర్, ఇూ/36ఎతీం, =/శీ కోలార్ నగరం & జిల్లా, కర్ణాటక

రవాణా చేస్తుందిలాసదరు వాహనంలో తరలిస్తున్న గంజాయిని అనకాపల్లి నుండి ఒక వ్యక్తి వాహనంతో సహా, పై ముద్దాయిలకు ఇచ్చి కర్ణాటక రాష్ట్రంలో ఒక వ్యక్తి కి ఇవ్వండి, మీరు ఎక్కడ తనకి సరుకు అందజేయాలో తను ఫోన్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉంటాడని చెప్పగా, ఆ విధంగా ముద్దాయిలు గంజాయి ఉన్న వాహనాన్ని తీసుకొని వస్తుండగా ఆత్కూరు పోలీసు వారు ఆ ఇద్దరు ముద్దాయిలను గంజాయితో సహా అరెస్టు చేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వంటివి యువత జీవితాలను నిర్వీర్యం చేయడమే కాక వారికి అందవలసిన బంగారు భవిష్యత్తును అందకుండా చేస్తుంది. కావున ఎవరికైన గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీస్ వారికి, ఈగల్ టీంకు సమాచారం అందిస్తే అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఇప్పుడు అదుపులోనికి తీసుకున్న ముద్దాయిలను విచారించి గంజాయి కి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలు వంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే గంజాయి రవాణాకు సంబంధించి ఫార్వర్డ్, బ్యాక్ వార్డ్ లింక్ లను కూడా పూర్తిగా వెరిఫై చేయడం జరుగుతుందని తెలిపారు.
గంజాయిను తరలించే వారిని చాకచక్యంగా పట్టుకున్న గన్నవరం డిఎస్పి ని, హనుమాన్ జంక్షన్ ఇన్స్పెక్టర్ , ఆత్కూరు ఎస్సై , వారి సిబ్బందిని ఈగాలే టీం సీఐ యం. రవీంద్ర ,వారి సిబ్బంది ని కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యా సాగర్ నాయుడు అభినందించారు.






# స్వచ్ఛ గుంటూరుగా తీర్చి దిద్దటానికి నగర ప్రజలు మరియు ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో ముఖ్యం..

## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర...

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 24.
శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పివికే నాయుడు మార్కెట్ పరిసర ప్రాంతాల మాస్ క్లీనింగ్ మరియు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఎదురు గల టాయ్ లెట్స్ ను నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తో కలిసి మేయర్ పరిశీలించి తదుపరి విజ్ఞాన మందిరం వద్ద అధికారులు సిబ్బంది చే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా క్లీన్ అండ్ గ్రీన్ చేయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో చిన్న పల్లెటూరు నుండి పెద్ద నగరంలో ఉండే ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేలనే ఉద్దేశ్యంతో సి.యం ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. నగర ప్రజలకు పారిశుద్య లోపాల వలన కలరా వంటి అంటు వ్యాధులు రాకుండా నగరంలో ఎప్పటికప్పుడు గార్బేజ్ కలెక్షన్, డ్రైన్స్ క్లీనింగ్, పత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నగరంలోని అన్ని డివిజన్లలో నిర్వహిస్తున్నామని, రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని క్లీన్ గుంటూరు గ్రీన్ గుంటూరు గా తీర్చి దిద్దటానికి కృషి చేస్తున్నామని, దీనికి నగర ప్రజలు మరియు ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఈ సంవత్సరం కూడా స్వచ్ఛ సర్వేక్షణ్ లో గుంటూరు నగరానికి మంచి ర్యాంకు వచ్చేలా చేసి, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకుంటామని తెలియచేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈ స్వచ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సరం నుండి ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తునారని, దీని ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్ మార్చాలనే సంకల్పంతో చేస్తున్నారన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఈ నెల థీం జీరో గ్యాప్ శానిటేషన్ అనే అంశం పై నిర్వహిస్తున్నామని, పారిశుధ్య కార్యక్రమాలు ఎన్ని చేసిన ఎక్కడో ఒక చోట గ్యాప్ ఉంటుందని ఇటువంటి గ్యాప్ లను గుర్తించి, అటువంటి ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గుంటూరు నగరంలో ఇప్పటికే డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని అన్ని డివిజన్లలో గ్యాంగ్ వర్క్ లు, డ్రైన్ క్లీనింగ్ వంటి కార్యక్రమాలు చేయుటయే కాక, తడి పొడి చెత్తల విభజన పై, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రత పై కూడా ప్రజలకు అవగాహన కూడా కల్గిస్తున్నామని తెలియచేశారు. ఇటువంటి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, కావున ప్రజలు కూడా ఈ స్వచ్ఛ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలియచేశారు.
సదరు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ఎస్ఈ జి. వెంకటేశ్వర రావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, టి. వెంకట కృష్ణయ్య, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, పోతురాజు సమత, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జీవిత లక్ష్యం : : ప్రత్తిపాటి

## ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుంది -బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనను కట్టడి చేయండి

## మున్సిపల్ అధికారులు, స్థానిక కూటమినాయకులు, ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 24:
చిలకలూరిపేట : స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జీవిత లక్ష్యమని, నాయకుడి ఆలోచనల సాకారం ప్రజలందరి బాధ్యతని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలు, పారిశుధ్య కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే అంతిమంగా అందరూ నష్టపోతారని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణంలో బహిరంగ మల,మూత్ర విసర్జన జరగకుండా మున్సిపల్ సిబ్బంది, స్థానిక కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. చెత్తతో నిండి, దుర్గంధం వెదజల్లే వీధుల పరిశుభ్రతతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు తగు సూచనలు చేస్తూ, వారిని కూడా శుభ్రతలో భాగస్వాములను చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఆరుబయట మలమూత్ర విసర్జన చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిలో మార్పువచ్చేలా వినూత్నంగా ప్రచారం చేపట్టాలని ఎమ్మెల్యే మున్సిపల్ యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ప్రజాసేవను ఇష్టపడే బాధ్యతాయుత వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటుచేసి, పట్టణ అపరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఆర్యవైశ్య కల్యాణ మండపం వెనుక అపరిశుభ్రంగా ఉన్న బజార్ లో రూ. 2లక్షల నిధులతో కాంక్రీట్ వేయించి, రంగులద్ది, మొక్కలు ఏర్పాటుచేసిన ఆలయ కమిటీ సభ్యుల్ని ప్రత్తిపాటి అభినందించారు. పట్టణంలో అదేవిధంగా అపరిశుభ్రంగా ఉన్న వీధులసమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి




మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, తోట బ్రహ్మాస్వాములు, కొండా వీరయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, జంగా సుజాత, కంచర్ల కరుణ, కునలా ప్రమీల, తెలుగు మహిళా నాయకులు, కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "గ్రామాల్లో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు చర్యలు: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ"

## -మచిలీపట్నం నుంచి గూడూరుకు సైకిల్ తొక్కిన్న - జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 24:
గ్రామాల్లో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం నుంచి గూడూరుకు సైకిల్ పై ప్రయాణించి గ్రామంలో పర్యటించారు. గూడూరులో గ్రామ సచివాలయం సమీపంలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం పురోగతి, గ్రామంలో జడ్పీ నిధులతో కొత్తగా నిర్మించిన డ్రైనేజీని పరిశీలించారు. కలెక్టర్ గ్రామంలోని కొంతమంది గృహాలను సందర్శించి ఇంటి చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేస్తున్నారా, సిబ్బంది క్రమం తప్పకుండా వచ్చి చెత్త తీసుకెళ్తున్నారా అని ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. ఏర్పాటు చేస్తున్న మరుగుదొడ్లను క్రమం తప్పకుండా శుభ్రం చేసి నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తమ గ్రామంలో ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, ముక్కొల్లు స్కీము నుంచి వస్తున్న నీరు నాణ్యతగా లేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు, నీటి నాణ్యత పరీక్షలపై ఆర్డబ్ల్యూఎస్ అధికారుల నుంచి తెలుసుకొని సమస్య ను పరిష్కరించాలని సూచించారు. అవసరమైన వారికి ఎన్ఆర్ఈజీఎస్ కింద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ





సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రంగా, చెత్తరహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈ నెలకు జీరో గ్యాప్ శానిటేషన్ ఇతివృత్తంతో కార్యక్రమం చేపట్టిందని దీని ద్వారా ఇంటింటా చెత్త సేకరణ, తడి-పొడి చెత్త విభజన, ప్లాస్టిక్ రహిత పరిసరాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డు ఉండాలని, లేనివారికి ప్రభుత్వం మంజూరు చేస్తుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. అదేవిధంగా జిల్లాలో పెద్ద సంఖ్యలో కమ్యూనిటీ మరుగుదొడ్ల (శానిటరీ కాంప్లెక్స్) నిర్మాణాలను చేపడుతున్నామని, ప్రధానంగా జనసంచారం గల బహిరంగ ప్రదేశాలు బస్టాండ్లు, ప్రభుత్వ వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి ప్రదేశాలలో శానిటరీ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాలువల శుభ్రతకు (మాన్యువల్ స్కావెంజింగ్) మనుషులతో కాకుండా పూర్తిగా యంత్రాల ద్వారా శుభ్రం చేసే పద్ధతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ఆ దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, డిపిఓ జె అరుణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నెల్సన్ పాల్, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన్ రావు, జడ్పీటీసీ వేముల సురేష్ బాబు, తహసిల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో శైలజ, ఇంజనీరింగ్ అధికారులు జవహర్, నాగరాజు, గ్రామ సర్పంచ్ లింగం సులోచన రాణి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# "స్వచ్ఛ జిల్లా లక్ష్య సాధనకు కృషి-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ"

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 24:
ఉద్యోగులతో కలసి నగరంలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్
స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వచ్ఛ జిల్లా లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన నగరంలోని కృష్ణా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యాలయ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యసాధనలో భాగంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పది సూత్రాలు రూపొందించిందని, అందులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఒకటని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆ విధంగా ప్రతి నెలలో ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంచుకుని, ఇతర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి శుభ్రం చేస్తూ ముందుకెళ్తున్నామని, నేడు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశామన్నారు. అదేవిధంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆ నెలకు నిర్దేశించిన ఇతివృత్తం ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెబుతూ, ఈ నెలకు జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర అనే ఇతివృత్తం అని తెలిపారు. గత నెలలో స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) అనే ఇతివృత్తంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. నగరంలో కాలుష్య రహిత వాయువు లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పెట్రోల్, డీజిల్ వంటి



చమురు ఆధారిత వాహనాలకు బదులుగా సైకిల్ వినియోగంతో వాయు కాలుష్యం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. కలెక్టరేట్లో విధులకు హాజరయ్యే జిల్లా కేంద్రం పరిధిలోని ఉద్యోగి సైకిల్ లేదా కాలినడకన విధులకు హాజరు కావాలని సూచించామని, చాలామంది ఉద్యోగులు స్వచ్ఛందంగా అలా రావడం అభినందనీయమన్నారు. సైకిల్ తొక్కడం వల్ల మంచి ఆరోగ్యం పెంపొందడమే కాకుండా శబ్ద, వాయు కాలుష్యం తగ్గి ప్రకృతికి మేలు జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో సైకిల్ తొక్కడాన్ని ప్రోత్సహించేందుకు జిల్లాలోని ప్రజలకు అందుబాటు ధరలో ఈసైకిల్ ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నామని, సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, జిల్లా రిజిస్ట్రార్ ఎంఎస్ గోపాలకృష్ణ మూర్తి, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కలెక్టరేట్ ఏవో రాధిక, డీఈవో యు వి సుబ్బారావు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ ఎన్ని పాదయాత్రలు చేసినా ముఖ్యమంత్రి గా అవకాశం లేదు..అళ్ళ హరి..

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 24.
వైసీపీ అధికారం లోకి వచ్చే ప్రసక్తే లేదు కూటమి కలిసి ఉన్నంతవరకు ! విజయసాయిరెడ్డి వైసీపీ పార్టీ కి రాజీనామా చేసాడు కానీ, కరెక్ట్ గా ఊహించి చెప్పాడు. ఇప్పుడు అర్థమైందా మీకు కూటమి 15 ఏళ్లు కలిసి ఉంటుంది" అని పవన్ కళ్యాణ్ ఎందుకు అన్నారో..? మూడు పార్టీలు కలిసి ఉన్నంత కాలం జగన్మోహన్ రెడ్డి సీఎం అవ్వడు. జగన్మోహన్ రెడ్డి పార్టీని ఎత్తేయడం ఖాయం..కచ్చితంగా పవర్ షేరింగ్ తో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతారు. ఇదే కళ్యాణ్ వ్యూహం...
ప్రజామోదంతో ముఖ్యమంత్రి అవ్వడం.
ఆయన ప్రతి వ్యూహం వెనకాల ఉన్న అంతరార్థం ఇదే..
పార్టీలోకి కొత్త నాయకులు రావడం పార్టీ బలోపేతం చేయడం అన్ని కళ్యాణ్ చూసుకుంటారు.
మన కర్తవ్యం కళ్యాణ్ వ్యూహాలు అమలు చేయడం..
అంతే...



# మచిలీపట్నం డిపోలో డ్రైవర్స్ దినోత్సవం

## -రహదారి భద్రతలో డ్రైవర్స్ పాత్ర అమోఘం.

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 24:
మచిలీపట్నం డిపోలో 37వ రహదారి భద్రతా మాసం లో భాగంగా డ్రైవర్స్ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా యావన్మంది డ్రైవర్ సోదరులను గులాబీ పూలు మరియు చాక్లెట్ ఇచ్చి అభినందించారు. రహదారి భద్రతలో డ్రైవర్స్ పాత్ర అమోఘం మరియు చాలా కీలకమైనదని, క్షేమంగా వెళ్లి క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్ది రాజులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 24:
మహిళ శిశు సంక్షేమ శాఖ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన "బాల్య వివాహాల విముక్తి రథం" ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. నేను భారతదేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతానంటూ రథంపై జిల్లా కలెక్టర్ తొలి సంతకం చేశారు. బాల్యవివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని కలెక్టర్ చెప్పారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో ఈ రథం 20 రోజులు పర్యటించనుందన్నారు. గ్రామాలలో పర్యటిస్తూ బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తిమంతులను చేద్దాం, బాల్య వివాహాలు అరికడదాం – బాలికలను రక్షిద్దాం అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, డి సి పి ఓ పురుషోత్తం, పిఓ కృష్ణ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ కిషోర్, కోఆర్డినేటర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరు అంజుమన్ హైస్కూల్లో ఎన్ సి సి కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్..

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 24.
మైనారిటీ విద్యార్థుల ఆత్మస్థైర్యం, మనోధైర్యం పెంపొందించేందుకు ఎన్ సీసీ దోహదం చేస్తుందని భావిస్తున్నాను. నగరంలోని పొన్నూరు రోడ్డులో గల అంజుమన్ హైస్కూల్లో ఎన్ సీసీ కార్యక్రమం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. కార్యక్రమానికి విచ్చేసిన కమాండింగ్ డైరెక్టర్ ఎస్వీఎస్ కల్నల్ సుదర్శన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు. మైనారిటీ విద్యార్థులలో ఉద్యోగ అవకాశాల పెంపుదలకు, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అంజుమన్ సొసైటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిజేస్తున్నాను. గుంటూరు జిల్లాలో ఉన్నటువంటి అంజుమన్ స్కూల్లో మొట్టమొదటిసారిగా ఎన్ సి సి కాడేట్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉన్నది ఎమ్మెల్యే నసీర్.




# ఎగ్జిబిషన్‌ను జయప్రదం చేయండి...

## - జెవివి రాష్ట్ర నాయకులు వెంకట్రావు...

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 24.
ఎ.ఐ.కె.యస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా ఈ నెల 29 నుండి జరిగే వ్యవసాయ, సైన్స్ ఎగ్జిబిషన్‌ను జయప్రదం చేయాలని జె.వి.వి. రాష్ట్ర నాయకులు జి.వెంకట్రావు కోరారు.
నేడు గుంటూరులోని ప్రభుత్వ స్కూల్స్‌లో జె.వి.వి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జె.వి.వి నాయకులు బాలబయన్న మ్యాజిక్ ప్రదర్శనలు చేశారు. ప్రదర్శన అనంతరం ఎ.ఐ.కె.యస్ అధ్వర్యంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజాన మందిరంలో జరిగే 4 రోజుల పాటుఎ వ్యవసాయ, సైన్ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రదానంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, ప్రత్యామ్నాయ విధానాలు, పుస్తకాల ప్రదర్శనలు ఉంటాయని, వీటితో పాటు జాతీయ స్థాయిలో ప్రముఖులతో పలు అంశాలపై సెమినార్లు జరుగుతున్నాయని, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వీటిలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి జిల్లా కార్యదర్శి జాన్‌బాబు, జి.వెంకట్రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...



# యువకుడి చికిత్స కు ఆర్ధిక సహాయం:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 24:
బాపట్ల: యువకుడి చేతికి గాయం కావడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ మాట్లాడుతూ బాపట్ల పట్టణం బేతనీ కాలనీకి చెందిన లంక భాను ప్రకాష్ చేతికి తీవ్ర గాయమై వైద్యం చేయించుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని బాధితుడికి ఆర్గనైజేషన్ ద్వారా సహకారం అందించాలని స్థానికులు కోరడంతో ఫ్రెండ్స్ స్థానికులు యూత్ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో లంక భాను ప్రకాష్ కు శనివారం సహాయం అందించామన్నారు. పేదరికంతో ఉన్న డబ్బులతో తల్లిదండ్రులు భాను ప్రకాష్ ను చదివిస్తున్నారని ఇలాంటి సమయంలో చేతికి తీవ్రస్థాయిలో గాయం కావడం ఆర్థిక భారం కావడం బాధాకరమైన విషయం అన్నారు. బాధితుడుకు తమ వంతు సహకారాన్ని అందించామని, మరికొందరు దాతలు ముందుకు వచ్చి భాను ప్రకాష్ చేతికి అవసరమైన చికిత్సకు ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, మద్దోబోయిన గోపి, బీమా కోటేశ్వరరావు, బొగ్గవరుపు శివ, కోడిరెక్క రవి, తదితరులు పాల్గొన్నారు



# ప్రశ్న మీది గొంతు నాది

**ఏలూరు, జనవరి 24, పెన్ పవర్:**
టీడీపీకి చెందిన ఓ యువ ఎంపీ ప్రజల సమస్యలను నేరుగా పార్లమెంట్ వేదిక వరకు తీసుకెళ్లాలనే కొత్త ఆలోచనతో ముందుకు వచ్చారు. సాధారణంగా ప్రజా ప్రతినిధులు సమావేశాలు, వినతులు, దరఖాస్తుల ద్వారానే సమస్యలు తెలుసుకుంటారు. కానీ ఈ ఎంపీ మాత్రం ప్రజలే స్వయంగా తమ సమస్యలను చెప్పేలా ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల మాటే ప్రశ్నగా, తన గొంతే వేదికగా మారాలన్న ఉద్దేశంతో 'ప్రశ్న మీది గొంతు నాది' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ యాదవ్ . తొలిసారి ఎంపీగా ఎన్నికైనప్పటికీ, తక్కువ సమయంలోనే నియోజకవర్గ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ, అందరినీ కలుపుకుని వెళ్లే నాయకుడిగా, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతినిధిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఏలూరు నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను తరచూ ప్రస్తావిస్తూ వస్తున్నారు.ఇప్పటి వరకు ఉన్న విధానాలకు భిన్నంగా, మరింత ప్రభావవంతంగా సమస్యల పరిష్కారం జరగాలన్న ఆలోచనతో ఈ కొత్త ప్రయత్నానికి ఆయన నాంది పలికారు. 'ప్రశ్న మీది గొంతు నాది' కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను నేరుగా వాట్సాప్ ద్వారా పంపే అవకాశం కల్పించారు. ఇక్కడ ముఖ్యంగా వ్యక్తిగత సమస్యలు కాకుండా, గ్రామం, కాలనీ, పట్టణం లేదా నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను మాత్రమే పంపాలని సూచించారు. సమస్యతో పాటు దానికి తాము భావించే పరిష్కార సూచనలను కూడా ప్రజలు తెలియజేయవచ్చు.ఏలూరు పార్లమెంట్ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు కూడా ఈ కార్యక్రమం ద్వారా ఎంపీ దృష్టికి తీసుకురావచ్చు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, వైద్యం, ఉపాధి వంటి అనేక అంశాలపై ప్రజల నుంచి వచ్చే సమాచారం ఆధారంగా, వాటిని పార్లమెంట్‌లో ప్రశ్నల రూపంలో లేవనెత్తి, కేంద్ర ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇలా ప్రజలే ముందుకు వచ్చి సమస్యలను తెలియజేస్తే, వాటికి పరిష్కార మార్గాలు వెతకడం మరింత సులభమవుతుందని ఆయన భావిస్తున్నారు.రాష్ట్రంలోనే తొలిసారి ఈ తరహా ప్రజా భాగస్వామ్య కార్యక్రమం ప్రారంభం కావడం విశేషంగా మారింది. ఈ ప్రయత్నం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని పుట్టా మహేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను భయపడకుండా, స్పష్టంగా పంపాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలు 96181 94377, 98855 19299 అనే వాట్సాప్ నంబర్లకు తమ సమస్యలను పంపవచ్చని ఆయన తెలిపారు. ప్రజల ప్రశ్నలకు తన గొంతు జోడించి, పార్లమెంట్ వేదికగా పరిష్కారం సాధించడమే తన లక్ష్యమని ఎంపీ స్పష్టం చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన డిమాండ్ ఇదేనా?




**విజయవాడ, జనవరి 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. అయితే ఇప్పటి నుంచే ఆసక్తికరమైన రాజకీయచర్చలు మొదలవుతున్నాయి. కూటమి వచ్చే ఎన్నికల్లో కొనసాగుతుందా? అటే 90 శాతం కొనసాగుతుందని అందరూ చెబుతున్న మాట. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం బీజేపీ, జనసేనఒక్కటిగా మారి టీడీపీకి సీట్ల పొత్తుల విషయంలో కొంత ఒత్తిడి తెచ్చే అవకాశముందని అంటున్నారు. పవన్ కల్యాణ్, బీజేపీ ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పై సైలెంట్ వ్యవహరిస్తుండటాన్ని ఇందుకు ఉదహరిస్తున్నారు. ఈసారి నియోజకవర్గాల సంఖ్య పెరగడం ఖాయంగా కనిపిస్తుంది. అదే సమయంలో తమ వాటా సంఖ్య కూడా పెంచాలని బీజేపీ, జనసేన కోరే అవకాశాలు మెండుగా ఉన్నాయి.జగన్ చేసే విమర్శలకు బీజేపీ నేతల నుంచి పెద్దగా స్పందన రావడం లేదు.అలాగే జనసేన నేతలు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. జగన్ ప్రభుత్వంపై చేసే విమర్శలకు టీడీపీ నేతలే సమాధానమివ్వాల్సి వస్తుంది. మిత్ర పక్షాలు జగన్ చేసే విమర్శలకు ప్రతి విమర్శలు చేయడం లేదు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులుగా ఉన్న ఆ రెండు పార్టీలు తమ శాఖకు సంబంధించిన వాటిపై వచ్చిన విమర్శలకు మాత్రమే సమాధానమిస్తున్నారు తప్పించి అంతకు మించి టచ్ మి నాట్ గా వ్యవహరించడం కూడా ఈ చర్చకు దారి తీస్తుంది. 2024 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగానే, ఆయన అంకెలకు రెండు పార్టీల నేతలు ఓకే చెప్పారు.అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సీట్ల పంపకంలో పెద్దగా విభేదాలు తలెత్తలేదు. కానీ 2029 ఎన్నికలకు మాత్రం పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశాలున్నాయి. సహజంగా బీజేపీ,జనసేనల్లోనూ ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. అలాగే అధికారంలో ఉన్నటీడీపీ నేతలకు, నియోజకవర్గాల్లో జనసేన, బీజేపీ నేతలకు మధ్య సరైన అవగాహన లేకపోగా అనేక అంశాల్లో విభేదాలు బయటపడుతున్నాయి. దాదాపు 175 నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. తాము కూటమిలో ఉన్నామని మర్చిపోయి తమకు టీడీపీ నేతలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని జనసేన, బీజేపీ నియోజకవర్గ స్థాయి నేతలు బాహాటంగానే చెబుతున్నారు. అందుకే ఆరెండు పార్టీలు నేతలకు న్యాయం చేయాలంటే కొన్ని సీట్లు ఎక్కువగానే తీసుకోవాల్సి ఉంటుంది. మరి చంద్రబాబు ఆ రెండు పార్టీలను ఎలా ఒప్పిస్తారన్నది చూడాలి.

## ఒంగోలు టూ హైదరాబాద్ పరుగులే

**ఒంగోలు, జనవరి 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తోంది. ప్రకాశం జిల్లా అద్దంకిలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు మినీ బైపాస్ రోడ్డు పనులు వేగవంతమయ్యాయి. మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రాజెక్టులో భాగంగా, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మినీ బైపాస్ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిల నిర్మాణంపై ఫోకస్ పెట్టింది. పలు నగరాలు, పట్టణాలకు బైపాస్‌లు, మినీ బైపాస్‌లు, ఔటర్ రింగ్ రోడ్లు కూడా మంజూరు చేస్తోంది. ప్రకాశం జిల్లా అద్దంకిలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు మినీ బైపాస్ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. అద్దంకి నియోజకవర్గం నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మేరకు అద్దంకి మీదుగా వెళ్లే నామ్ రోడ్డులో వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో ఈ ప్రతిపాదన వచ్చింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు.మొదటి దశలో భాగంగా.. రేణింగవరం రోడ్డులో కాకానిపాలెం నుంచి సూర్య రెస్టారెంట్ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డుగా మార్చనున్నారు. ఈ పనులకు సుమారు రూ.15 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ రోడ్డు మధ్యలో ఎస్ఎస్పీ కాలువ, రెండు వైపులా సీసీ రోడ్లు, విద్యుత్ లైన్లు, సైడ్ డ్రెయిన్లు ఏర్పాటు చేస్తారు. ఈ మినీ బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే, పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరడమే కాకుండా, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాలు చేయొచ్చు.అద్దంకి మినీ బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా.. అద్దంకిలో కాలువ కట్టపై నెల రోజుల క్రితం ఆక్రమణలను తొలగించారు. బాధితులకు కొండ దగ్గర ఇళ్ల స్థలాలు కేటాయించి, మౌలిక సదుపాయాలు కల్పించారు. అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించడంతో వారు కొత్త ఇళ్లలోకి మారారు. ఇప్పుడు ఆ కాలువ కట్టపై గ్రావెల్ రోడ్డు వేస్తున్నారు. రోడ్డును చదును చేసి, రోలర్‌తో గట్టిపరుస్తున్నారు. కాలువకు రెండు వైపులా రాళ్లు కూడా పెడుతున్నారు. ఇంకో పదిహేను రోజుల్లో ఈ గ్రావెల్ రోడ్డు సిద్ధమవుతుందిఆ తర్వాత 70 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్లు కట్టాలని ప్లాన్ చేస్తున్నారు.

# సంక్లిష్ట పరిస్థితి లో వైకాపా

**విజయవాడ, జనవరి 24, పెన్ పవర్:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో సంక్లిష్ట పరిస్థితి ఎదుర్కోక తప్పదు. మరో వారం రోజుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. అనేక బిల్లులు ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధపడుతోంది. అయితే బిల్లుల విషయంలో బిజెపి పట్ల ఎప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుకూలంగానే ఉంటుంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించే అమరావతి అంశంపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా ముందుకెళ్తుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. లోక్సభ తో పాటు రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది సభ్యుల బలం ఉంది. ఆ పార్టీ స్టాండ్ చెప్పాల్సి ఉంటుంది.అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిధుల సమీకరణ జరిగింది. కేంద్ర ప్రభుత్వం సైతం 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకుతోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు నుంచి నిధులు సర్దుబాటు చేసింది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని రైతులు కోరుతూ వచ్చారు. ఏపీ ప్రభుత్వం సైతం ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి చేస్తోంది. అయితే రాజధానిల విషయంలో నోటిఫై చేయాల్సిన అవసరం లేదని కేంద్రం చెబుతున్నా.. ఏపీలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా.. పరిగణలోకి



తీసుకోవాలని కూటమి ప్రభుత్వం కోరింది. అందుకే ఇప్పుడు అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును పార్లమెంటులో పెడతారని తెలుస్తోంది. అయితే దీనిపై వైసీపీ స్టాండ్ ఏంటనేది తేటతెల్లం కానుంది.అమరావతి పై ఆది నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డి వ్యతిరేక భావనతోనే ఉన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అని వ్యాఖ్యానించేవారు. అసలు రాజ్యాంగం లో రాజధాని అనే పదమే లేదని తేల్చేశారు. ఐదేళ్లపాటు అమరావతిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. మూడు రాజధానులు అంటూ హడావిడి చేశారు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి పునర్నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పుడు కూడా అదే వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. నది చెంతనే కట్టారని.. ముంపు ప్రాంతంలో అమరావతి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసేవారు. అయితే ఇప్పుడు పార్లమెంటులోనే నేరుగా వైసీపీ అభిప్రాయం చెప్పాల్సి ఉంటుంది అమరావతిపై. ఇప్పటికే వైసీపీకి వ్యతిరేకంగా అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది టిడిపి కూటమి. తప్పకుండా ఈ విషయంలో ఏదో ఒకటి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంది. మరి ఎలా స్పందిస్తుందో చూడాలి.

# వరికపూడిశెలకు పర్యావరణ అనుమతులు

**ఒంగోలు, జనవరి 24, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి కేంద్రం పర్యావరణ అనుమతులు మంజూరు చేసింది. పల్నాడు జిల్లాలో 84,500 ఎకరాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు రూ.3,227.15 కోట్లు ఖర్చవుతుంది. మరోవైపు, కడప, ప్రకాశం జిల్లాల్లో 800 మెగావాట్ల రాజుపాలెం పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కూడా అనుమతులు లభించాయి. అన్నమయ్య జిల్లా వీరబల్లి ప్రాజెక్టు అనుమతులు మాత్రం ప్రస్తుతం నిలిపివేశారు.ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన ప్రాజెక్టుకు కేంద్రం నుంచి లైన్ క్లియర్ అయ్యింది. పల్నాడు జిల్లాలో ప్లాన్ చేసిన వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు మంజూరు అయ్యాయి. ఈనెల 9న జరిగిన సమావేశంలో కేంద్ర పర్యావరణ శాఖ ఆధ్వర్యంలోని నిపుణుల మదింపు కమిటీ చర్చించింది. ఈ మేరకు ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రతిపాదనలను పరిశీలించిన కమిటీ.. అల్ప వర్షపాతం, వెనుకబాటుతనం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఈ ప్రతిపాదనలపై చర్చించిన తర్వాత అనుమతులకు సిఫార్సు చేసింది. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టుకు అనుమతుల కోసం ఎదురు చూస్తున్నారు.. చివరికి అనుకున్నది సాధించారు.ఈ ప్రాజెక్టు ద్వారా 84,500 ఎకరాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.3,227.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు వల్ల 25 గ్రామాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 270 హెక్టార్ల భూమి అవసరమని గుర్తించారు.. అడిగొప్పుల, ఆత్మకూరు, దరివేముల ప్రాంతాల్లో సేకరించనున్నారు. ఈ భూములి 19.13 హెక్టార్లు అటవీ భూమి ఉంది. 4.86 టీఎంసీల నీటిని వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి మండలాల్లోని పొలాలకు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకువరికపూడిశెల వాగు నుంచి ఎత్తిపోయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు.. మొదట 24,900 ఎకరాలకు పరిమితమైన ఈ ప్రాజెక్టు పరిధిని 84,500 ఎకరాలకు పెంచారు. దీని కోసం గతేడాది అక్టోబర్ 31న జీవో కూడా విడుదలైంది. ఈ ప్రాజెక్టు వల్ల పల్నాడు జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుంది.మరోవైపు మరో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకుకు కూడా అనుమతులకు లైన్ క్లియర్ చేశారు. కడప, ప్రకాశం జిల్లాల్లో ఏపీ జెన్‌కో, ఎన్‌హెచ్‌పీసీ, గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కలిసి 334.8 హెక్టార్లలో తలపెట్టిన 800 మెగావాట్ల రాజుపాలెం క్లోజ్‌లూప్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ప్లాన్ చేశాయి. ఈ ప్రాజెక్టుకు కూడా పర్యావరణ అనుమతులకు లైన్ క్లియర్ అయ్యింది. మరోవైపు అన్నమయ్య జిల్లాలో 489.1 హెక్టార్లలో నిర్మించాలని ప్లాన్ చేసిన వీరబల్లి ప్రాజెక్టుకు (పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్) సంబంధించిన అనుమతులను ప్రస్తుతం నిలిపివేశారు.

# దావోస్ కు దూరంగా జనసేనాని

**కాకినాడ, జనవరి 24, పెన్ పవర్:**
దావోస్ కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకోకపోవడాన్ని జనసేన క్యాడర్ తప్పుపడుతుంది. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దావోస్ పర్యటనలో రాజకీయాల్లో లేని మెగాస్టార్ చిరంజీవిని వెంట తీసుకెళ్లి ఆ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచాలని ప్రయత్నిస్తుంటే, ఇక్కడ మాత్రం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ను దావోస్ కు వెంట తీసుకోకపోవడాన్ని ఖచ్చితంగా ఆయనను నిర్లక్ష్యం చేయడమేనని అంటున్నారు. పవన్ కల్యాణ్ కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులున్నారు. ఆయనను వెంట తీసుకెళితే ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందే తప్ప నష్టం ఏముంటుందని నెట్టింట కొందరు నేరుగా టీడీపీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ను దావోస్ పర్యటనకు దూరం పెట్టడం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడమేనన్న అభిప్రాయం జనసేన క్యాడర్ లో వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్ వల్ల కాస్తో కూస్తో లాభం చేకూరుతుందే తప్ప నష్టమయితే జరగదు. లోకేశ్, టీజీ భరత్ వంటి వారిని వెంట తీసుకెళ్లడంలో తప్పులేదు. కానీ అదే సమయంలో పవన్ కల్యాణ్ ను తీసుకెళ్లకపోవడం మాత్రం ఖచ్చితంగా నాయకత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమేనన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. తెలంగాణలో మెగాస్టార్ చిరంజీవిని తన వెంట తీసుకెళ్లి ఆయనకు దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగస్వామ్యం కల్పించడంతో కొంత తెలంగాణ ఇమేజ్ పెరిగిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.కానీ తెలుగుదేశ పార్టీ నేతల వాదన మరొకలా ఉంది. పవన్ కల్యాణ్ వస్తానంటే ఎందుకు తీసుకెళ్లరని, ఆయన అనాసక్తి చూపడం వల్లనే చంద్రబాబు నాయుడు ఒత్తిడి చేయలేదని అన్నారు. పవన్ కల్యాణ్ కేవలం దావోస్ పర్యటన




మాత్రమే కాదు .. గత ఏడాది నవంబరు నెలలో విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సుకు కూడా పవన్ కల్యాణ్ దూరంగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారిద్దరి మధ్య సఖ్యత బాగానే ఉందని, కానీ పార్టీ నేతలు, కార్యకర్తలు లేనిపోని అపోహలకు తావివ్వవద్దని, ఏదైనా అనుమానలుంటే నేరుగా పవన్ కల్యాణ్ తో మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలుగుదేశం పార్టీ నేతలు ఆఫ్ ది రికార్డులుగా చెబుతున్నారు. మొత్తం మీద దావోస్ పర్యటనకు పవన్ దూరంగా ఉండటంపై మాత్రం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. మరో వైపు గత ఏడాది దావోస్ లోజరిగిన పెట్టుబడుల సదస్సుకు సీఎం చంద్రబాబుతో పాటు నారా లోకేష్ వెళ్లారు. ఆ సమయంలో కూడా పవన్ కల్యాణ్ వెళ్లకపోవడం పై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా జనసేన కేడర్ నుంచి అసంతృప్తి బయటపడింది. ఇప్పుడు కూడా సోషల్ మీడియా వేదికగా అటువంటి అసంతృప్తి కనిపిస్తోంది. తెలంగాణలో మెగాస్టార్ చిరంజీవిని తమ వెంట తీసుకెళ్లి దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగస్వామ్యం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ ఇమేజ్ పెరిగింది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ ఏపీలో డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ కళ్యాణ్ ను ప్రపంచ ఆర్థిక సదస్సుకు తీసుకెళ్లకపోవడం పై విమర్శలు వస్తున్నాయి.అయితే పవన్ విషయంలో చంద్రబాబు ఎప్పుడు జాగ్రత్తగానే ఉంటారు. డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ ను సంప్రదించి అన్నీ చేస్తుంటారని తెలుస్తోంది. ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు సంబంధించిన ఏ శాఖ కూడా పవన్ కళ్యాణ్ పరిధిలో లేదు. ఆయన అంత గ్రామీణ నేపథ్యం, అటవీ శాఖ వంటి వాటిని చూస్తున్నారు. ఆది నుంచి విదేశీ పర్యటనల విషయంలో పవన్ జోక్యం చేసుకోవడం లేదు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో కూడా పవన్ పాత్ర అంతంత మాత్రమే. గత ఏడాది తెలంగాణ సీఎం వెంట ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెళ్లారు. అప్పట్లో కూడా ఏపీ డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ కళ్యాణ్ ను ఎందుకు తీసుకువెళ్లలేదు అనేది ప్రశ్న వచ్చింది. కానీ అప్పట్లోనే పవన్ కళ్యాణ్ పరోక్ష సంకేతాలు ఇచ్చారు. ఎటువంటి అసంతృప్తి వ్యక్తం చేయలేదు. ఇప్పుడు కూడా పవన్ కళ్యాణ్ ను సంప్రదించి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్ ను తొలగించిన ఐసీసీ!

**2026 టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్!**

**భారత్‌లో భద్రతా కారణాలతో టోర్నీని బహిష్కరించిన బంగ్లాదేశ్**

**బంగ్లా స్థానంలో స్కాట్లాండ్‌ను ఎంపిక!**



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్‌లో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే టీ20 ప్రపంచకప్ 2026 నుంచి బంగ్లాదేశ్ జట్టును తొలగిస్తున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వర్గాలు తెలిపాయి. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నమెంట్‌లోకి తీసుకుంటున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)కు ఐసీసీ లేఖ ద్వారా తెలియజేసినట్టు తెలుస్తోంది. 2007 నుంచి ప్రతి టీ20 ప్రపంచకప్‌లోనూ ఆడిన బంగ్లాదేశ్ ప్రస్థానానికి ఐసీసీ కఠిన నిర్ణయంతో తొలిసారి బ్రేక్ పడింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నమెంట్‌కు సంబంధించి భారత్‌లో తమ ఆటగాళ్ల భద్రతపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేసింది. ఈ సమస్యలను ఐసీసీ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సరైన పరిష్కారం లభించలేదని ఆరోపిస్తూ, టోర్నమెంట్‌ను బహిష్కరిస్తున్నట్లు బీసీబీ గురువారం ప్రకటించింది. ఈ వివాదాన్ని డిస్ప్యూట్ రిజల్యూషన్ కమిటీకి అప్పగించాలని బీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తోసిపుచ్చింది. కమిటీకి అప్పీళ్లపై విచారణ జరిపే అధికారం లేదని, ఐసీసీ తీసుకున్న నిర్ణయమే అంతిమమని స్పష్టం చేసింది. టోర్నీలో ద పాల్గొనకపోతే స్కాట్లాండ్‌తో భర్తీ చేస్తామని ఇచ్చిన అల్టిమేటంపై బీసీబీ నుంచి స్పందన రాకపోవడంతో ఐసీసీ ఈ నిర్ణయాన్ని అమలు చేసినట్టు సమాచారం. దీనిపై ఐసీసీ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

ఈ మార్పుతో స్కాట్లాండ్ జట్టు నేరుగా గ్రూప్ సిలో ప్రవేశిస్తుంది. ఈ గ్రూప్‌లో ఇంగ్లాండ్, వెస్టిండీస్, ఇటలీ, నేపాల్ వంటి జట్లు ఉన్నాయి. స్కాట్లాండ్ తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న కోల్‌కతాలో వెస్టిండీస్‌తో ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఇటలీ, ఇంగ్లాండ్, నేపాల్‌తో మ్యాచ్ లు ఉన్నాయి. స్కాట్లాండ్ ఇప్పటివరకు ఐదు టీ20 ప్రపంచకప్‌లలో పాల్గొంది. గత రెండు టోర్నీల్లో సూపర్ 8 దశకు చేరుకోలేకపోయినా, పెద్ద జట్లకు గట్టిపోటీనిచ్చింది.

## ముమ్ముందు ఏం జరుగుతుందో మాకు తెలియదు: బంగ్లాదేశ్ క్రికెటర్ షోరిఫుల్ ఇస్లాం

**టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ పాల్గొనడంపై అనిశ్చితి**

**మా పని ఆడటమేనని స్పష్టం చేసిన పేసర్ షోరిఫుల్ ఇస్లాం**

**భారత్‌లో భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్న బంగ్లా క్రికెట్ బోర్డు**

**షెడ్యూల్ మార్చేది లేదని తేల్చిచెప్పిన ఐసీసీ**

**బోర్డు నిర్ణయాన్ని గౌరవిస్తామన్న బంగ్లా క్రికెటర్లు**



**హైదరాబాద్ పెన్ పవర్:** త్వరలో జరగనున్న టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ పాల్గొంటుందా లేదా అనే విషయంపై ఆ దేశ ఫాస్ట్ బౌలర్ షోరిఫుల్ ఇస్లాం స్పందించాడు. ప్రపంచ కప్‌కు వెళ్లాలా వద్దా అనేది తమ చేతుల్లో లేదని, ఆటగాళ్లుగా తమ పని ప్రదర్శనపై దృష్టి పెట్టడమేనని స్పష్టం చేశాడు. భారత్‌తో దెబ్బతింటున్న సంబంధాల నేపథ్యంలో భద్రతా కారణాలను చూపుతూ, తమ జట్టును భారత్‌కు పంపేది లేదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) తేల్చిచెప్పింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని డిమాండ్ చేసింది. అయితే, ఈ ప్రతిపాదనను ఐసీసీ తిరస్కరించింది. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో మ్యాచ్‌లు జరుగుతాయని బుధవారం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ టోర్నీకి దూరమయ్యే అవకాశాలున్నాయనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ వివాదంపై బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్)లో 'ప్లేయర్ ఆఫ్ ది సీజన్' అవార్డు అందుకున్న అనంతరం షోరిఫుల్ మీడియాతో మాట్లాడాడు. "ఆటగాళ్లుగా, మేం ఎలా మెరుగ్గా రాణించాలనే దానిపైనే ఆలోచిస్తాం. ప్రపంచ కప్‌కు వెళ్లడం, వెళ్లకపోవడం అనేది మా చేతుల్లో లేదు. మా క్రికెట్ పెద్దలు తీసుకున్న నిర్ణయాన్ని మేం గౌరవిస్తాం. మా నియంత్రణలో లేని విషయం గురించి ఎక్కువగా మాట్లాడటంలో అర్థం లేదు" అని వివరించాడు.

ఈ విషయం జట్టులో చర్చకు వచ్చిందా, ఆటగాళ్లపై మానసికంగా ప్రభావం చూపుతోందా అని అడగగా.. "ముమ్ముందు ఏం జరుగుతుందో మాకు తెలియదు. దాని గురించి ఆలోచించడం కంటే మా ఆటపై దృష్టి పెట్టడం మంచిది" అని షోరిఫుల్ బదులిచ్చాడు. ఇటీవలే ముగిసిన బీపీఎల్‌లో చట్టోగ్రామ్ రాయల్స్ తరఫున ఆడిన ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్, 26 వికెట్లతో అద్భుత ప్రదర్శన కనబరిచాడు.

## మళ్లీ గ్రౌండ్‌లోకి మహీ.. నెట్స్‌లో బ్యాటింగ్..

**ఐపీఎల్ 2026 కోసం ప్రాక్టీస్ మొదలుపెట్టిన ఎంఎస్ ధోనీ**

**నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న వీడియోను పంచుకున్న ఝార్ఖండ్ క్రికెట్ అసోసియేషన్**

**గత సీజన్‌లో సీఎస్‌కే, ధోనీ పేలవ ప్రదర్శన**

**44 ఏళ్ల వయసులోనూ ఐపీఎల్‌లో కొనసాగుతున్న దిగ్గజ ఆటగాడు**






**హైదరాబాద్ పెన్ పవర్:** భారత మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ... రాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభించాడు. ఝార్ఖండ్ స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (జేఎస్‌సీఏ) తమ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక వీడియోలో, 44 ఏళ్ల ధోనీ నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. ఈ వీడియోలో ధోనీ, నెట్స్‌కు సిద్ధమవుతూ జేఎస్‌సీఏ కార్యదర్శి సౌరభ్ తివారీతో మాట్లాడుతున్న దృశ్యాలు కూడా ఉన్నాయి. "చూడండి ఎవరు తిరిగొచ్చారో. జేఎస్‌సీఏ గర్వకారణం: మహేంద్ర సింగ్ ధోనీ" అంటూ జేఎస్‌సీఏ ఈ పోస్టుకు క్యాప్షన్ ఇచ్చింది. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ, కేవలం ఐపీఎల్‌లో మాత్రమే తన అభిమాన సీఎస్‌కే జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గత ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన నిరాశాజనకంగా ముగిసింది. ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం 4 మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. బ్యాటర్‌గా ధోనీ కూడా పెద్దగా రాణించలేకపోయాడు. 13 ఇన్నింగ్స్‌లలో 24.50 సగటుతో కేవలం 196 పరుగులు మాత్రమే చేశాడు. గాయపడిన గైక్వాడ్ స్థానంలో కొన్ని మ్యాచ్‌లకు కెప్టెన్సీ కూడా చేశాడు. ఇప్పటికీ సీఎస్‌కే జట్టులో అత్యంత కీలక ఆటగాడిగా, నాయకత్వ బృందంలో ముఖ్య సభ్యుడిగా ధోనీ కొనసాగుతున్నాడు. తన కెప్టెన్సీలో చెన్నై జట్టుకు ఐదుసార్లు ఐపీఎల్ టైటిల్ అందించాడు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 278 మ్యాచ్‌లు ఆడిన ధోనీ, 38.80 సగటుతో 5,439 పరుగులు సాధించాడు. ఇందులో 24 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

## రాజసం ఉట్టిపడేలా.. చీరకట్టులో రాశి ఖన్నా అందాలు..




టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అంటూ భాషతో సంబంధం లేకుండా వరుస భాషా చిత్రాలలో నటిస్తూ మరింత బిజీగా మారిపోయింది ప్రముఖ హీరోయిన్ రాశి ఖన్నా. 2013లో 'మద్రాస్ కేఫ్'అనే సినిమాతో హిందీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తెలుగులో 2014లో అక్కినేని కుటుంబం నటించిన 'మనం' అనే సినిమాలో కేమియో పాత్రలో కనిపించి బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్‌గా భారీ క్రేజీ సంపాదించుకొని జోరు, జిల్, బెంగాల్ టైగర్, సుప్రీం, జై లవకుశ, రాజా ది గ్రేట్, తొలిప్రేమ తదితర చిత్రాలలో నటించి హీరోయిన్గా భారీ పాపులారిటీ అందుకుంది.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉన్న రాశి ఖన్నా బ్లాస్ట్ అయ్యే అందాలతో కుర్రాళ్లను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో కూడా సడన్ సర్ప్రైజ్ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా చీరకట్టులో మరింత అందంగా ఆకట్టుకుంటోంది. చీరకట్టులో కూడా అందాలను దాస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈమె.. ఈ ఫోటోలు చూసి అభిమానులు లవ్ , ఫైర్ సింబల్ తో వైరల్ చేస్తున్నారు. ఈ అమ్మడు చీరకట్టులో ఫోటోలు తెగ వైరల్ గా మారుతున్నాయి. ఇంకొంతమంది రాజసం ఉట్టిపడేలా చీర కట్టులో ఆకట్టుకుంటోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. రాశి ఖన్నా చివరిగా 2025లో వచ్చిన 'తెలుసు కదా' అనే సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఫ్లాప్ గా నిలిచింది. ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో పాటుగా తమిళంలో ఒక సినిమా, హిందీలో మూడు చిత్రాలలో నటిస్తోంది. గతంలో చాలా బొద్దుగా ఉండే రాశి ఖన్నా ఈ మధ్యకాలంలో మరింత స్లిమ్ముగా మారి వరుస అవకాశాలను అందుకుంటోంది. తన పాత్ర నచ్చితే మాత్రం రాశి ఖన్నా సెకండ్ హీరోయిన్గా కూడా నటించడానికి సిద్ధంగానే ఉంటుంది. గతంలో కూడా ఇలా ఎన్నో చిత్రాలలో నటించి మంచి విజయాలను అందుకుంది. ప్రస్తుతం ఈమె ఫోకస్ మొత్తం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పైనే పెట్టిందని చెప్పవచ్చు. ప్రముఖ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రాశి ఖన్నాతో పాటు యంగ్ బ్యూటీ శ్రీలీలా కూడా హీరోయిన్గా నటిస్తోంది. ముఖ్యంగా 13 ఏళ్ల తర్వాత మళ్లీ హరీష్ శంకర్ - పవన్ కళ్యాణ్ కాంబో రిపీట్ కాబోతుండడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఈ సినిమాతో రాశి ఖన్నా కచ్చితంగా బ్లాక్ బస్టర్ విజయం సొంతం చేసుకుంటుందని , ఈ సినిమాతో కచ్చితంగా టాలీవుడ్ లో కం బ్యాక్ అవుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ సినిమా రాశి ఖన్నాకు ఎలాంటి అదృష్టాన్ని తెచ్చి పెడుతుందో చూడాలి.






Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com